
# అష్టావక్రగీత





# అష్టావక్రగీత

# సకారాతీతము

నాది యనునది యేమి లేనె లేదు
రాకపోకలు ఏమి లేనె లేవు
యత్నము ప్రయత్నములు లేవు
ణకారము వరకు నకారము నుండి చేరినంత

**అష్టావక్రుడవు నీవె – జనకుడవు నీవె**
**స్వగతమునకు స్వాగతము.**

## శాంతి పాఠము

**1. ఓం పూర్ణమదః పూర్ణమిదం**
**పూర్ణాత్పూర్ణ ముదచ్యతే ।**
**పూర్ణస్య పూర్ణమాదాయ**
**పూర్ణమేవావశిష్యతే ॥**

పూర్ణము అది. పూర్ణము ఇది
పూర్ణమున పూర్ణము ప్రకటితమగును
పూర్ణము పూర్ణమున ఆదాయమైన
పూర్ణమే మిగిలియుండును.

**బృహదారణ్యకోపనిషత్ (VII-1-1)**

***ఓం శాంతిః శాంతిః శాంతిః***

# I. విశ్వసాక్షి

**జనక ఉవాచ :**

1. కథం జ్ఞానమవాప్నోతి కథం ముక్తిర్భవిష్యతి ।
వైరాగ్యం చ కథం ప్రాప్తమేతద్ బ్రూహి మమ ప్రభో ॥

**జనక రాజర్షి ఇట్లనియె :**

జ్ఞానమది నరునకు లభించునెట్లు
ముక్తియది మరి కలుగునెట్లు
వైరాగ్య మది ప్రాప్తించునెట్లు
ప్రభో ! దీని గూర్చి బోధించుమిపుడు I-1

**అష్టావక్ర ఉవాచ :**

2. ముక్తిమిచ్ఛసి చేత్తాత విషయాన్ విషవత్త్యజ ।
క్షమార్జవదయాతోషసత్యం పీయూషవద్ భజ ॥

**అష్టావక్ర మహర్షి ఇట్లనియె :**

నాయన ! ముక్తి నీవు ఇచ్ఛింతువేని
విషయముల విషము వోలె వదులవలయు
క్షమార్జవ దయా తోషము సత్యమ్ము గూడ
అమృతమువోలె గ్రోలుచుండవలయు I-2

3. న పృథ్వీ న జలం నాగ్నిర్న వాయుర్ద్యౌర్న వా భవాన్ ।
ఏషాం సాక్షిణమాత్మానం చిద్రూపం విద్ధి ముక్తయే ॥

పృథివి అగ్ని జలము కాదు నీవు
వాయువు ఆకాశము కూడ కాదు నీవు
వీనికి సాక్షి చిద్రూపమ్ము నీవు
అని గ్రహించిన ముక్తి తెలిసికొనుము I-3

4. యది దేహం పృథక్ కృత్య చితి విశ్రామ్య తిష్ఠసి ।
అధునైవ సుఖీ శాన్తో బన్ధముక్తో భవిష్యసి ॥

శరీరము నుండి వేరు యగుచు
చైతన్యమున విశ్రాంతి యుందువేని
ఇపుడె సుఖము శాంతిని యందుకొనుచు
బంధముక్తుడవు కాగలవు నీవు I-4

5. న త్వం విప్రాదికో వర్ణో నాశ్రమీ నాక్షగోచరః ।
అసఙ్గోఽసి నిరాకారో విశ్వసాక్షీ సుఖీ భవ ॥

విప్రాది వర్ణములు లేవు నీకు
ఆశ్రమములు గూడ లేవు నీకు
అక్షగోచరుడవు కావు నీవు
అసంగుడవు నిరాకారుండవీవు
విశ్వసాక్షివి నీవు సుఖము నుండు I-5

6. ధర్మాధర్మౌ సుఖం దుఃఖం మానసాని న తే విభో ।
న కర్తాసి న భోక్తాసి ముక్త ఏవాసి సర్వదా ॥

ధర్మాధర్మములు సుఖము దుఃఖమ్ము
మనసునకు గాని విభూ ! నీకు కావు
కర్తవు కావు సంభోక్తవు కాదు నీవు
ఎప్పుడును ముక్తుడవేనోయి నీవు I-6

7. ఏకో ద్రష్టాసి సర్వస్య ముక్తప్రాయోఽసి సర్వదా ।
అయమేవ హి తే బన్ధో ద్రష్టారం పశ్యసీతరమ్ ॥

ఒక్కరుండవు సర్వమునకు దృష్ట నీవు
ముక్తప్రాయుడవు మొదలె నీవు
ముక్తుడవు కాదని నిన్ను చూసెదవు నీవు
ఇదియె నీకు బంధమ్ము తెలియుమోయి ! I-7

8. అహం కర్తేత్యహంమానమహాకృష్ణాహిదంశితః ।
నాహం కర్తేతి విశ్వాసామృతం పీత్వా సుఖం చర ॥

నేను కర్తనను అహంకారమనెడు
గొప్ప నల్ల త్రాచుతో కాటుబడినావు నీవు
నేను కర్తను గానను విశ్వాసమనెడు
అమృతమును త్రాగి సుఖమందవోయి ! I-8

9. ఏకో విశుద్ధబోధోఽహమితి నిశ్చయవహ్నినా ।
ప్రజ్వాల్యాజ్ఞానగహనం వీతశోకః సుఖీ భవ ॥

ఒక్కరుండ విశుద్ధ బోధ స్వరూపుండ నేను
అనెడు నిశ్చయాగ్నితోడ యిపుడు
అజ్ఞానారణ్యమును కాల్చివేసి
వీత శోకుడవై సుఖముండు నీవు I-9

10. యత్ర విశ్వమిదం భాతి కల్పితం రజ్జుసర్పవత్ ।
ఆనన్దపరమానన్దః బోధస్త్వం సుఖం భవ ॥

యెచట ఈ విశ్వము స్ఫురించుచుండు
రజ్జు సర్పముల వలె కల్పించబడుచు
ఆనంద పరమానంద రూపమ్మయైన
ఆజ్ఞానమ్ము నీవు సుఖముండు నీవు I-10

11. ముక్తాభిమానీ ముక్తో హి బద్ధో బద్ధాభిమాన్యపి ।
కింవదన్తీహ సత్యేయం యా మతిః సా గతిర్భవేత్ ॥

ముక్తాభిమాని ముక్తుడతడు
బద్ధాభిమాని బద్ధుడతడు
ఈ లోకపు నానుడి సత్యమదియు
మతి యెట్లు గతి యట్లు యగును I-11

12. ఆత్మా సాక్షీ విభుః పూర్ణ ఏకో ముక్తశ్చిదక్రియః ।
అసఙ్గో నిఃస్పృహః శాన్తో భ్రమాత్సంసారవానివ ॥

ఆత్మ సాక్షి విభువు పూర్ణమ్ము
ఒక్కరుండు ముక్తుడు నిష్క్రియమ్ము
అసంగము శాంతము నిస్ప్రహమ్ము
భ్రమ వలన సంసారివోలె యుండు I-12

13. కూటస్థం బోధమద్వైత మాత్మానం పరిభావయ ।
ఆభాసోఽహం భ్రమం ముక్త్వా భావం బాహ్యమథాన్తరమ్ ॥

కూటస్థము అద్వైతమ్ము బోధ
అని ఆత్మను భావించవలయు
లోన బయట అలజడి కల్గించుచుండు
అభాస నేనను భ్రమ వీడవలయు I-13

| | | |
|---|---|---|
| 14. దేహాభిమానపాశేన చిరం బద్ధోఽసి పుత్రక ।<br>బోధోఽహం జ్ఞానఖడ్గేన తన్నికృత్య సుఖీ భవ ॥ | దేహాభిమాన పాశమ్ము వలన<br>చిరము బద్ధుడవు నీవు తండ్రి !<br>బోధ నేనను జ్ఞాన ఖడ్గమ్ము తోన<br>బంధమును ఛేదించి సుఖముండు నీవు | **I-14** |
| 15. నిఃసఙ్గో నిష్క్రియోఽసి త్వం స్వప్రకాశో నిరఞ్జనః ।<br>అయమేవ హి తే బన్ధః సమాధిమనుతిష్ఠసి ॥ | సంగ రహితుండవు క్రియా రహితుండవీవు<br>స్వప్రకాశుండవు నిరంజనుండవీవు<br>ఇదియె నీకు బంధమగుచునుండు<br>సాధన సమాధి చేయవలసి వచ్చు | **I-15** |
| 16. త్వయా వ్యాప్తమిదం విశ్వం త్వయి ప్రోతం యథార్థతః ।<br>శుద్ధబుద్ధస్వరూపస్త్వం మా గమః క్షుద్రచిత్తతామ్ ॥ | నీ వలన వ్యాప్తము ఈ విశ్వమంత<br>నీ వల్లనె యదార్థమున ప్రోతమిదియ<br>శుద్ధ బుద్ధ స్వరూపమ్ము నీవు<br>చిన్న తనము మనమున నందవలదు | **I-16** |
| 17. నిరపేక్షో నిర్వికారో నిర్భరః శీతలాశయః ।<br>అగాధబుద్ధిరక్షుబ్ధో భవ చిన్మాత్రవాసనః ॥ | నిరపేక్షుండవు నిర్వికారుండవీవు<br>నిర్భర శీతలాశయమ్ము నీవు<br>అగాధ బుద్ధివి అక్షుబ్ధుండవీవు<br>చిన్మాత్ర రూపమగుము నీవు | **I-15** |
| 18. సాకారమనృతం విద్ధి నిరాకారం తు నిశ్చలమ్ ।<br>ఏతత్తత్త్వోపదేశేన న పునర్భవసమ్భవః ॥ | సాకారము అనృతమ్ము తెలియు<br>నిరాకారము నిశ్చయమ్ము నిజము<br>ఈ తత్త్వోపదేశమ్ము వలన<br>పునర్జన్మ యిక యుండబోదు | **I-18** |
| 19. యథైవాదర్శమధ్యస్థే రూపేఽన్తః పరితస్తు సః ।<br>తథైవాఽస్మిన్ శరీరేఽన్తః పరితః పరమేశ్వరః ॥ | ఎట్లు అద్దము మధ్యన అగుపించుచుండు<br>రూపము లోన బయట గూడ యుండు<br>అట్లు శరీరము మధ్యన వెలుగుచుండు<br>పరమేశ్వరుడు లోన బయట యుండు | **I-19** |
| 20. ఏకం సర్వగతం వ్యోమ బహిరన్తర్యథా ఘటే ।<br>నిత్యం నిరన్తరం బ్రహ్మ సర్వభూతగణే తథా ॥ | ఒక వ్యోమమ్ము సర్వ గతము యగుచు<br>ఘటము యొక్క లోన బయట యుండు<br>ఒక బ్రహ్మ నిత్యము నిరంతరము యగుచు<br>సర్వభూత గణముల లోన బయట యుండు | **I-20** |

*ఇది అష్టావక్రగీత యందు **"విశ్వసాక్షి"** అను మొదటి అధ్యాయము.*

# II. చైతన్యరసము

**జనక ఉవాచ :**

1. అహో నిరఞ్జనః శాన్తో బోధోఽహం ప్రకృతేః పరః ।
ఏతావన్తమహం కాలం మోహేనైవ విడమ్బితః ॥

**జనక రాజర్షి ఇట్లనియె :**

ఓహో ! నిరంజనుండ శాంతుండ నేను
బోధ స్వరూపము ప్రకృతికన్న పరము నేను
ఇంతకాలము మోహమ్ము వలన
విడంబితుడనై తెలియక యున్నాను నేను **II-1**

2. యథా ప్రకాశయామ్యేకో దేహమేనం తథా జగత్ ।
అతో మమ జగత్సర్వమథవా న చ కిఞ్చన ॥

ఎట్లు ఒక్కరుండ నేను ప్రకాశింప చేతు
ఈ దేహమును అట్లె జగము నంతయును
అంత ఈ జగమంతయును నాది
లేక ఏ కొంచెముయును నాది కాదు **II-2**

3. స శరీరమహో విశ్వం పరిత్యజ్య మయాధునా ।
కుతశ్చిత్ కౌశలాద్ ఏవ పరమాత్మా విలోక్యతే ॥

ఓహో ! శరీరము గూడి ఈ విశ్వమంతయును
పరిత్యజించి ఈ క్షణమందె ఇపుడు
ఒక పరమ గురువు కౌశల్యమ్ము వలన
పరమాత్మను అవలోకింతు నిజము **II-3**

4. యథా న తోయతో భిన్నా స్తరఙ్గాః ఫేనబుద్బుదాః ।
ఆత్మనో న తథా భిన్నం విశ్వమాత్మవినిర్గతమ్ ॥

ఎట్లు నీరు నుండి అవి వేరు కాదు
తరంగములు నురుగు బుడగలన్ని
అట్లు ఆత్మ నుండి యది వేరు కాదు
విశ్వము ఆత్మ వినిర్గతమ్ము **II-4**

5. తన్తుమాత్రో భవేద్ ఏవ పటో యద్వద్ విచారితః ।
ఆత్మతన్మాత్రమేవేదం తద్వద్ విశ్వం విచారితమ్ ॥

దారము వలననె వస్త్రములు కలుగుచుండు
యధాతధముగ విచారించి చూడ
ఆత్మతన్మాత్ర వలననె కలుగుచుండు
విశ్వము నిజము విచారించి చూడ **II-5**

6. యథైవేక్షురసే క్లృప్తా తేన వ్యాప్తైవ శర్కరా ।
తథా విశ్వం మయి క్లృప్తం మయా వ్యాప్తం నిరన్తరమ్ ॥

ఎట్లు చెరుకు రసమంత నిండి
శర్కర సర్వము వ్యాపించి యుండు
అట్లు విశ్వమంతయును నిండి
నా వలన సర్వము వ్యాపించబడును **II-6**

7. ఆత్మాజ్ఞానాజ్జగద్భాతి ఆత్మజ్ఞానాన్న భాసతే ।
రజ్జ్వజ్ఞానాదహిర్భాతి తజ్జ్ఞానాద్ భాసతే న హి ॥

ఆత్మ తెలియక జగము అనిపించబడును
ఆత్మ తెలిసిన జగము అనిపించబడదు
తాడు తెలియక పాము అనిపించబడును
తాడు తెలిసిన పాము అనిపించబడదు **II-7**

8. ప్రకాశో మే నిజం రూపం నాతిరిక్తోఽస్మ్యహం తతః ।
యదా ప్రకాశతే విశ్వం తదాహం భాస ఏవ హి ॥

ప్రకాశము నిజరూపమ్ము నాది
ప్రకాశము కన్న అతిరిక్తమ్ము నేను
దేని వలన విశ్వము వెలుగుచుండు
ఆ వెలుగు నా వెలుగు వల్ల కలుగుచుండు **II-8**

9. అహో వికల్పితం విశ్వమజ్ఞానాన్మయి భాసతే ।
రూప్యం శుక్తౌ ఫణీ రజ్జౌ వారి సూర్యకరే యథా ॥

అహో ! విశ్వము అజ్ఞానమ్ము వలన
నాయందు వికల్పితమై వెలుగుచుండు
ముత్యపు చిప్పన వెండి తాటి యందు పాము
మరి యెండ యందు యెండమావి బోలె **II-9**

10. మత్తో వినిర్గతం విశ్వం మయ్యేవ లయమేష్యతి ।
మృది కుమ్భో జలే వీచిః కనకే కటకం యథా ॥

నాయందున వెడలిన ఈ విశ్వమంతయును
నాయందుననె లయమగుచు నుండు
కుండ మట్టి యందు అలలు నీటి యందు
మరి కడియము బంగారు యందు బోలె **II-10**

11. అహో అహం నమో మహ్యం వినాశో యస్య నాస్తి మే ।
బ్రహ్మాదిస్తమ్బపర్యన్తం జగన్నాశోఽపి తిష్ఠతః ॥

అహో ! నాకు నేనె నమస్కరింతు నిపుడు
నాకు ఎపుడును వినాశమ్ము లేదు
బ్రహ్మాది స్తంభ పర్యంతము జగములంత
నాశమైన నేను నాశమ్ము లేక యున్నాను **II-11**

12. అహో అహం నమో మహ్యమేకోఽహం దేహవానపి ।
క్వచిన్న గన్తా నాగన్తా వ్యాప్య విశ్వమవస్థితః ॥

అహో ! నాకు నేనె నమస్కరింతు నిపుడు
ఒక్కరుండ నేను దేహవానుడైన కూడ
ఎక్కడికి గూడ వచ్చువాడు కాదు పోవువాడు కాదు
విశ్వమునంతయు వ్యాపించి అవస్థితుండ నేను **II-12**

13. అహో అహం నమో మహ్యం దక్షో నాస్తీహ మత్సమః ।
అసంస్పృశ్య శరీరేణ యేన విశ్వం చిరం ధృతమ్ ॥

అహో ! నాకు నేనె నమస్కరింతు నిపుడు
నాకు సమమైన దక్షుడు ఈ ఇల యందు లేడు
శరీరము నుండి వేరు యగుచు
ఈ విశ్వము చిరము ధరింతు నేను **II-13**

14. అహో అహం నమో మహ్యం యస్య మే నాస్తి కిఞ్చన ।
అథవా యస్య మే సర్వం యద్ వాఙ్మనసగోచరమ్ ॥

అహో ! నాకు నేనె నమస్కరింతు నిపుడు
ఏ కొంచెము గూడ నాది ఏమియును లేదు
మరి నా యందె సర్వము ఇమిడి యుండు
వాఙ్మానస గోచరలములు యన్ని గూడ **II-14**

15. జ్ఞానం జ్ఞేయం తథా జ్ఞాతా త్రితయం నాస్తి వాస్తవమ్ ।
అజ్ఞానాద్ భాతి యత్రేదం సోఽహమస్మి నిరఞ్జనః ॥

జ్ఞానం జ్ఞేయము మరియు జ్ఞాత
ఈ త్రితయము వాస్తవముగ లేనె లేదు
అజ్ఞానము వల్ల ఈ మూడు అనిపించు ఎచట
ఆ నిరంజనమ్ము నేను నగుచు యున్నాను **II-15**

16. ద్వైతమూలమహో దుఃఖం నాన్యత్తస్యాఽస్తి భేషజమ్ ।
దృశ్యమేతన్ మృషా సర్వ మేకోఽహం చిద్రసోమలః ॥

ద్వైతమూలము మరి దుఃఖమంతయును
దానికి తగిన మందు వేరు ఏమి లేదు
దృశ్యమిది మిథ్యయంతయును
చైతన్య రసము అమలమ్ము సర్వమ్ము నేను **II-16**

17. బోధమాత్రోఽహమజ్ఞానాద్ ఉపాధిః కల్పితో మయా ।
ఏవం విమృశతో నిత్యం నిర్వికల్పే స్థితిర్మమ ॥

బోధ స్వరూపమ్ము నేను కాని అజ్ఞానమ్ము వల్ల
నా చేత ఉపాధులు కల్పించబడును
ఇది యంతయు విమర్శించు నాకు
నిర్వికల్ప స్థితి నిత్యము కలుగుచుండు నాకు **II-17**

18. న మే బన్ధోఽస్తి మోక్షో వా భ్రాన్తిః శాన్తా నిరాశ్రయా ।
అహో మయి స్థితం విశ్వం వస్తుతో న మయి స్థితమ్ ॥

అహో ! నాయందు స్థితమన్నట్లు యున్న
ఈ విశ్వము నిజముగ నాయందు లేదు
నాకు బంధము లేదు మోక్షమ్ము లేదు
భ్రాంతి గూడ నిరాశ్రయమై శాంతి కలిగె **II-18**

19. స శరీరమిదం విశ్వం న కిఞ్చిదితి నిశ్చితమ్ ।
శుద్ధచిన్మాత్ర ఆత్మా చ తత్కస్మిన్ కల్పనాధునా ॥

స శరీరము ఈ విశ్వమంతయును
కొంచెము గూడ లేదది నిశ్చయమ్ము
శుద్ధ చిన్మాత్ర మరి ఆత్మ గూడ
విశ్వ కల్పన అంత దేని యందు ? **II-19**

20. శరీరం స్వర్గనరకౌ బన్ధమోక్షౌ భయం తథా ।
కల్పనామాత్రమేవైతత్ కిం మే కార్యం చిదాత్మనః ॥

శరీరమ్మె స్వర్గ నరకమ్ము చూడ
బంధ మోక్షమ్ము భయము గూడ
కల్పనా మాత్రము ఇది యంత చూడ
ఏమి పని చిదాత్మనైన నాకు దీని తోడ **II-20**

21. అహో జనసమూహేఽపి న ద్వైతం పశ్యతో మమ ।
అరణ్యమివ సంవృత్తం క్వ రతిం కరవాణ్యహమ్ ॥

అహో ! జన సమూహమందున్న గూడ
ద్వైతమేదియును లేదు నాకు చూడ
అరణ్యమువలె యుండు ఇది యంత గూడ
ఇక దీనియందు నాకు మోహమ్ము ఏది చూడ **II-21**

| | |
|---|---|
| 22. నాహం దేహో న మే దేహో జీవో నాహమహం హి చిత్ ।<br>అయమేవ హి మే బన్ధ ఆసీద్యా జీవితే స్పృహా ॥ | నేను దేహము కాదు నాకు దేహమ్ము లేదు<br>జీవి నేను గాదు చైతన్యమును నేను<br>జీవితమందు స్పృహ కలుగుచుండ<br>అదియె నాకు బంధమగుచునుండు **II-22** |
| 23. అహో భువనకల్లోలైర్విచిత్రైర్ద్రాక్ సముత్థితమ్ ।<br>మయ్యనన్తమహామ్భోధౌ చిత్తవాతే సముద్యతే ॥ | అహో ! భువన కల్లోల మగుచునుండి<br>విచిత్రముగ త్వరగ సముద్భవించి<br>చిత్తవాతములు బాగుగ వీచుచుండు<br>అనంత మహాంబోధి యగు నాదు యందు **II-23** |
| 24. మయ్యనన్తమహామ్భోధౌ చిత్తవాతే ప్రశామ్యతి ।<br>అభాగ్యాజ్జీవవణిజో జగత్పోతో వినశ్వరః ॥ | నేను అనెడు మహాంబోధి నందు<br>చిత్తవాతములు ప్రశాంతి చెందినపుడు<br>అభాగ్య జీవ వణిజునిదియైన<br>జగన్నావ నాశమగుచు నుందు **II-24** |
| 25. మయ్యనన్తమహామ్భోధావాశ్చర్యం జీవవీచయః ।<br>ఉద్యన్తి ఘ్నన్తి ఖేలన్తి ప్రవిశన్తి స్వభావతః ॥ | నేను అనెడు అనంత మహాంబోధినందు<br>ఆశ్చర్యము ! జీవ వీచులన్ని గూడ<br>ఉదయించు ఒరుచుకొను ఆడుచుండు<br>మరల ప్రవేశించు స్వభావమ్ము వలన **II-25** |

*ఇది అష్టావక్రగీత యందు* ***"చైతన్యరసము"*** *అను రెండవ అధ్యాయము.*

# III. ద్వంద్వముక్తుడు

**అష్టావక్ర ఉవాచ :**

**అష్టావక్ర మహర్షి ఇట్లనియె :**

1. అవినాశినమాత్మానమేకం విజ్ఞాయ తత్త్వతః ।
తవాత్మజ్ఞానస్య ధీరస్య కథమర్థార్జనే రతిః ॥

అవినాశము ఏకమ్ము ఆత్మ
అని తత్త్వముగ తెలిసి యున్న
ఆత్మజ్ఞుడు ధీరుండవైన నీకు
అర్థార్జనము యందు ఆసక్తి ఏల?! III-1

2. ఆత్మాజ్ఞానాదహో ప్రీతిర్విషయభ్రమగోచరే ।
శుక్తేరజ్ఞానతో లోభో యథా రజతవిభ్రమే ॥

ఆత్మ అజ్ఞానమ్ము వలన
భ్రమ కలిగి విషయ ప్రీతి యగును
ముత్యపు అజ్ఞానమ్ము వలన
భ్రమ కలిగి వెండి లోభమ్ము యగును III-2

3. విశ్వం స్ఫురతి యత్రేదం తరఙ్గా ఇవ సాగరే ।
సోఽహమస్మీతి విజ్ఞాయ కిం దీన ఇవ ధావసి ॥

ఈ విశ్వము స్ఫురించు దేని యందు
సముద్రము నందు అలల వోలె
అదియె నేనని తెలిసి యుండి కూడ
దీనుని వలె ఉరుకుచున్నావు ఏల ? III-3

4. శ్రుత్వాపి శుద్ధచైతన్య ఆత్మానమతిసున్దరమ్ ।
ఉపస్థేఽత్యన్తసంసక్తో మాలిన్యమధిగచ్ఛతి ॥

శుద్ధ చైతన్యమని వినిన కూడ
ఆత్మ అతి సుందరమనుచు గూడ
దాపున ఉన్న వాటి పై అత్యంత ఆసక్తుడగుచు
మాలిన్యము అంటించుకొనుచున్నాడు నరుడు III-4

5. సర్వభూతేషు చాత్మానం సర్వభూతాని చాత్మని ।
మునేర్జానత ఆశ్చర్యం మమత్వమనువర్తతే ॥

సర్వ భూతములందు తనను బాగ
సర్వ భూతములను తన యందు గూడ
తెలిసికొనిన ముని ఆశ్చర్యమగుచునుండ
మమత్వమున వర్తించు నెట్లు III-5

6. ఆస్థితః పరమాద్వైతం మోక్షార్థేఽపి వ్యవస్థితః ।
ఆశ్చర్యం కామవశగో వికలః కేలిశిక్షయా ॥

పరమాద్వైతమున ఆస్తితుండు యైన
మోక్షార్థమునకు వ్యవస్థితుండు యైన
ఆశ్చర్యము ! కామ వశగుండు యగుచు
కేళి శిక్షల వికలుండు యగును యెట్లు III-6

7. ఉద్భూతం జ్ఞానదుర్మిత్రమవధార్యాతిదుర్బలః ।
ఆశ్చర్యం కామమాకాఙ్క్షేత్ కాలమన్తమనుశ్రితః ॥

ఉద్భూతమైన జ్ఞాన శత్రువును
అతి దుర్బలుడు అవధార్యమ్ము చేసి
ఆశ్చర్యము ! కామ కాంక్షతోన
అంతకాలమున కూడ అన్ని కోరుచుండు III-7

8. ఇహాముత్ర విరక్తస్య నిత్యానిత్యవివేకినః ।
ఆశ్చర్యం మోక్షకామస్య మోక్షాద్ ఏవ విభీషికా ॥

ఇహ పరముల విరక్తుడైన యతడు
నిత్యానిత్య వివేకి యైన యతడు
ఆశ్చర్యము ! మోక్షమును కోరు యతడు
తుదకు మోక్షమనిన భీతి చెందుచుండు **III-8**

9. ధీరస్తు భోజ్యమానోఽపి పీడ్యమనోఽపి సర్వదా ।
ఆత్మానం కేవలం పశ్యన్ న తుష్యతి న కుప్యతి ॥

ధీరుడు భోజ్యమానుడైన యతడు
ఎప్పుడును పీడ్యమానుడైన గూడ
ఆత్మను కేవలమని చూచుచుండి
తోషమందదు కోపమందదతడు **III-9**

10. చేష్టమానం శరీరం స్వం పశ్యత్యన్యశరీరవత్ ।
సంస్తవే చాపి నిన్దాయాం కథం క్షుభ్యేత్ మహాశయః ॥

చేష్టమానమైన దేహమ్ము నెపుడు
అన్య శరీరము వలె చూచు నతడు
స్తుతి యందు మరి నిందయందు కూడ
క్షోభించునెట్లు యా మహాశయుడు **III-10**

11. మాయామాత్రమిదం విశ్వం పశ్యన్ విగతకౌతుకః ।
అపి సన్నిహితే మృత్యౌ కథం త్రస్యతి ధీరధీః ॥

మాయా మాత్రము ఈ విశ్వమంతయును
అని తెలిసి విగత కౌతుకుడైన యతడు
మృత్యువు సన్నిహితమైన కూడ
ఎట్లు త్రాసు చెందును ధీరబుద్ధి యతడు **III-11**

12. నిఃస్పృహం మానసం యస్య నైరాశ్యేఽపి మహాత్మనః
తస్యాత్మజ్ఞానతృప్తస్య తులనా కేన జాయతే ॥

ఎవరి మనసు నిస్పృహతో నిలచి యుండు
నిరాశ కలిగిన కూడ, మహాత్ముడతడు
అట్టి ఆత్మ జ్ఞాన తృప్తాత్ముడైన వాని
తుల్యమగు వారు ఇక ఎవరు గలరు **III-12**

13. స్వభావాద్ ఏవ జానానో దృశ్యమేతన్న కిఞ్చన
ఇదం గ్రాహ్యమిదం త్యాజ్యం స కిం పశ్యతి ధీరధీ ॥

స్వభావికముగనె తెలిసికొనును
దృశ్యము కొంచమైన కూడ లేదు యనుచు
ఇది కావలెనని ఇది వలదని ఎట్లు తలచు
పట్టు విడుపులు దాటిన ధీరబుద్ధి ?! **III-13**

14. అన్తస్త్యక్తకషాయస్య నిర్ద్వన్ద్వస్య నిరాశిషః ।
యదృచ్ఛయాగతో భోగో న దుఃఖాయ న తుష్టయే ॥

అంతరాసక్తులు లేకుండ చేసికొనుచు
ద్వంధముక్తుడు నిరాశి యైన యతడు
యదృచ్ఛగ వచ్చిన భోగముల గూర్చి
దుఃఖ మందదు తుష్టి నందదతడు **III-14**

ఇది అష్టావక్రగీత యందు ***"ద్వంధముక్తుడు"*** అను మూడవ అధ్యాయము.

# IV. ఆత్మజ్ఞుడు

**జనక ఉవాచ :**

**జనక రాజర్షి ఇట్లనియె :**

1. హన్తాత్మజ్ఞానస్య ధీరస్య ఖేలతో భోగలీలయా ।
న హి సంసారవాహీకైర్మూఢైః సహ సమానతా ॥

హమ్మ ! ఆత్మజ్ఞుడు ధీరుడైన యతడు
భోగ లీలవలె ఆడుచుండు నెపుడు
సంసార వాహీకుడు మూఢుడైన
వాని తోన సరిసమాన మెట్లు యగును IV-1

2. యత్ పదం ప్రేప్సవో దీనాః శక్రాద్యాః సర్వదేవతా ।
అహో తత్ర స్థితో యోగీ న హర్షముపగచ్ఛతి ॥

ఏ పదము కొరకు దీనులగుచునుంద్రు
ఇంద్రాది దేవతలందరును గూడ
అహో ! అచట స్థితముండి యోగి
హర్షము తోన పొంగకుండు నెపుడు IV-2

3. తజ్జ్ఞస్య పుణ్యపాపాభ్యాం స్పర్శో హ్యన్తర్న జాయతే ।
న హ్యాకాశస్య ధూమేన దృశ్యమానాపి సఙ్గతి ॥

తజ్ఞునకు పుణ్య పాపముల తోడ
ఏ మాత్రము స్పర్ష తనలోన కలుగ బోదు
ఆకాశమునకు ధూమమ్ము తోడ
ఉన్నట్లనిపించిన గూడ అంటు లేనె లేదు IV-3

4. ఆత్మైవేదం జగత్సర్వం జ్ఞాతం యేనా మహాత్మనా ।
యదృచ్ఛయా వర్తమానం తం నిషేద్ధుం క్షమేత కః ॥

ఆత్మయే ఈ జగము అంతయును
అని తెలిసికొనిన మహాత్ముడెపుడు
యధృచ్ఛగ లీలగ వర్తించుచుండు
అతనిని ఆప గలుగు వాడు యెవడు IV-4

*ఇది అష్టావక్రగీత యందు **"ఆత్మజ్ఞుడు"** అను నాలుగవ అధ్యాయము.*

# V. లయము

**అష్టావక్ర ఉవాచ :**

1. న తే సఙ్గోఽస్తి కేనాపి కిం శుద్ధస్త్యక్తుమిచ్ఛసి ।
సఙ్ఘాతవిలయం కుర్వన్నేవమేవ లయం వ్రజ ॥

2. ఉదేతి భవతో విశ్వం వారిధేరివ బుద్బుదః ।
ఇతి జ్ఞాత్వైకమాత్మానమేవమేవ లయం వ్రజ ॥

3. ప్రత్యక్షమప్యవస్తుత్వాద్ విశ్వం నాస్త్యమలే త్వయి ।
రజ్జుసర్ప ఇవ వ్యక్తమేవమేవ లయం వ్రజ ॥

4. సమదుఃఖసుఖః పూర్ణ ఆశానైరాశ్యయోః సమః ।
సమజీవితమృత్యుః సన్నేవమేవ లయం వ్రజ ॥

**అష్టావక్ర మహర్షి ఇట్లనియె :**

నీకు అంటు లేదు దేని యందు గూడ
శుద్ధుడవు దేని త్యజించ చూసెదవు నీవు
సంఘాత విలయమ్ము చేసి యిపుడు
ఇట్లిట్లె లయమంది యుండవోయి V-1

విశ్వములు నీయందె ఉదయించుచుండు
సముద్రము నందు బుద్బుదములట్లు
ఒకటైన ఆత్మను ఈ రీతి తెలిసి
ఇట్లిట్లె లయమంది యుండవోయి V-2

కనిపించుచున్న విశ్వము నిజము కాదు
కొంచెమైన మలము లేని నీదు యందు
తాడు పాము వలె అనిపించు కాన
ఇట్లిట్లె లయమంది యుండవోయి V-3

సుఖదుఃఖములందు సమము పూర్ణమ్ము
ఆశ నిరాశలయందు గూడ సమము యగుచు
జీవితమును మృత్యువును సమము చేసి
ఇట్లిట్లె లయమంది యుండవోయి V-4

*ఇది అష్టావక్రగీత యందు* ***"లయము"*** *అను ఐదవ అధ్యాయము.*

# VI. లయాతీతము

| జనక ఉవాచ : | జనక రాజర్షి ఇట్లనియె : |
|---|---|
| **1.** ఆకాశవదనన్తోఽహం ఘటవత్ ప్రాకృతం జగత్ ।<br>ఇతి జ్ఞానం తథైతస్య న త్యాగో న గ్రహో లయః ॥ | ఆకాశము వోలె అనంతమ్ము నేను<br>ఘటము వోలె కల్పితమ్ము జగము<br>ఇట్టి జ్ఞానము యథాతథము పొంది<br>త్యాగము లేదు గ్రహణము లేదు లయము గూర్చి **VI-1** |
| **2.** మహోదధిరివాహం స ప్రపఞ్చో వీచిసన్నిభః ।<br>ఇతి జ్ఞానం తథైతస్య న త్యాగో న గ్రహో లయః ॥ | మహా సముద్రము వలె నేను యుండ<br>ప్రపంచము వీచి సన్నిభమ్ము<br>ఇట్టి జ్ఞానము యథాతథము పొంది<br>త్యాగము లేదు గ్రహణము లేదు లయము గూర్చి **VI-2** |
| **3.** అహం స శుక్తిసఙ్కాశో రూప్యవద్ విశ్వకల్పనా ।<br>ఇతి జ్ఞానం తథైతస్య న త్యాగో న గ్రహో లయః ॥ | ముత్యపు చిప్పవలె నేను యుండ<br>వెండి వలె విశ్వము కల్పించబడును<br>ఇట్టి జ్ఞానము యథాతథము పొంది<br>త్యాగము లేదు గ్రహణము లేదు లయము గూర్చి **VI-3** |
| **4.** అహం వా సర్వభూతేషు సర్వభూతాన్యథో మయి ।<br>ఇతి జ్ఞానం తథైతస్య న త్యాగో న గ్రహో లయః ॥ | సర్వ భూతములు నాయందు చూడ<br>సర్వ భూతములు యందు నేను గూడ<br>ఇట్టి జ్ఞానము యథాతథము పొంది<br>త్యాగము లేదు గ్రహణము లేదు లయము గూర్చి **VI-4** |

*ఇది అష్టావక్రగీత యందు **"లయాతీతము"** అను ఆరవ అధ్యాయము.*

# VII. మహాంభోధి

**జనక ఉవాచ :**

**జనక రాజర్షి ఇట్లనియె :**

1. మయ్యనన్తమహాంభోధౌ విశ్వపోత ఇతస్తతః ।
భ్రమతి స్వాన్తవాతేన న మమాస్త్యసహిష్ణుతా ॥

నేను అనెడు మహాంభోధి నందు
విశ్వనావలు ఇటు నటు తిరుగుచుండు
స్వాంత వాయువులు వీచుచుండ
నాకు ఏమాత్రము అసహనమ్ము లేదు **VII-1**

2. మయ్యనన్తమహాంభోధౌ జగద్వీచిః స్వభావతః ।
ఉదేతు వాస్తమాయాతు న మే వృద్ధిర్న చ క్షతిః ॥

నేను అనెడు మహాంభోధి నందు
జగద్వీచులు స్వభావమ్ము వలన
ఉదయించి అస్తమించుచుండు
నాకు పెంపు తగ్గులు లేనె లేవు **VII-2**

3. మయ్యనన్తమహాంభోధౌ విశ్వం నామ వికల్పనా ।
అతిశాన్తో నిరాకార ఏతదేవాహమాస్థితః ॥

నేను అనెడు మహాంభోధి నందు
విశ్వములు వికల్పించబడును
అతి శాంతము నిరాకారమ్ము నేను
ఈ నా యందె ఆస్థితుండ నేను **VII-3**

4. నాత్మా భావేషు నో భావస్తత్రానన్తే నిరఞ్జనే ।
ఇత్యసక్తోఽస్పృహః శాన్త ఏతదేవాహమాస్థితః ॥

ఆత్మ భవించిన వాని యందు లేదు
భవములు నిరంజనాత్మ యందు లేవు
ఇట్లు అంటు స్పృహలు లేక శాంతుండ నేను
ఈ నాయందె ఆస్థితుండ నేను **VII-4**

5. అహో చిన్మాత్రమేవాహమిన్ద్రజాలోపమం జగత్ ।
ఇతి మమ కథం కుత్ర హేయోపాదేయకల్పనా ॥

అహో ! చిన్మాత్ర రూపమ్ము నేను
ఇంద్రజాలము వంటిదీ జగము చూడ
ఇక నాకు పట్టు విడుపులందు
కల్పన ఎటుల కలుగుచుండు **VII-5**

ఇది అష్టావక్రగీత యందు ***"మహాంభోధి"*** అను ఏడవ అధ్యాయము.

# VIII. చిత్తము

**జనక ఉవాచ :**

**జనక రాజర్షి ఇట్లనియె :**

**1.** తదా బన్ధో యదా చిత్తం కిఞ్చిద్ వాఞ్ఛతి శోచతి ।
కిఞ్చిన్ ముఞ్చతి గృహ్ణాతి కిఞ్చి ద్ధృష్యతి కుప్యతి ॥

అపుడు బంధము నరునకు కలుగుచుండు
ఎపుడు చిత్తము ఏ కొంచెము శోకించుచుండు
కొంచెమైన గ్రహించుచుండు మరి వదలుచుండు
కొంచెమైన సంతసించు మరి కోపించుచుండు **VIII-1**

**2.** తదా ముక్తిర్యదా చిత్తం న వాఞ్ఛతి న శోచతి ।
న ముఞ్చతి న గృహ్ణాతి న హృష్యతి న కుప్యతి ॥

అపుడు ముక్తి నరునకు కలుగుచుండు
ఎపుడు చిత్తము వాంఛించదు కోపించబోదు
ఎపుడు గ్రహించదు మరి విడువబోదు
ఎపుడు సంతసించదు కోపించబోదు **VIII-2**

**3.** తదా బన్ధో యదా చిత్తం సక్తం కాస్వపి దృష్టిషు ।
తదా మోక్షో యదా చిత్తమసక్తం సర్వదృష్టిషు ॥

అపుడు బంధము నరునకు కలుగుచుండు
ఎపుడు చిత్తము ఏ దృష్టినైన ఆసక్తి చెందుచుండు
అపుడు ముక్తి నరునకు కలుగుచుండు
ఎపుడు చిత్తము సర్వదృష్టుల ఆసక్తి చెందబోదు **VIII-3**

**4.** యదా నాహం తదా మోక్షో యదాహం బన్ధనం తదా ।
మత్వేతి హేలయా కిఞ్చిన్మా గృహాణ విముఞ్చ మా ॥

ఎపుడు అహము లేదు మోక్షమపుడు
ఎపుడు అహము యుండు బంధమపుడు
ఇట్లు మతినంది లీలగా కొంచెమైన
పట్టు విడుపులు లేక యుండవలెను **VIII-4**

*ఇది అష్టావక్రగీత యందు "**చిత్తము**" అను ఎనిమిదవ అధ్యాయము.*

# IX. నిర్వేదము

**అష్టావక్ర ఉవాచ :**

**అష్టావక్ర మహర్షి ఇట్లనియె :**

1. కృతాకృతే చ ద్వన్ద్వాని కదా శాన్తాని కస్య వా ।
ఏవం జ్ఞాత్వేహ నిర్వేదాద్ భవ త్యాగపరోఽవ్రతీ ॥

కృతాకృతములు ద్వంద్వములు గూడ
ఎవనికి ఎపుడు శాంతించుచుండు
నిశ్చయముగ నది తెలిసి నిర్వేదమంది
ఆగ్రహము వీడి త్యాగపరుడవగుము **IX-1**

2. కస్యాపి తాత ధన్యస్య లోకచేష్టావలోకనాత్ ।
జీవితేచ్ఛా బుభుక్షా చ బుభుత్సోపశమం గతాః ॥

నాయన ! ఏ ఒక ధన్యునకె ఇలన
లోక చేష్టావలోకనమ్ము వలన
జీవితేచ్ఛ మరి భోగేచ్ఛ గూడ
జ్ఞానేచ్ఛ గూడ ఉపశమించుచుండు **IX-2**

3. అనిత్యం సర్వమేవేదం తాపత్రితయదూషితమ్ ।
అసారం నిన్దితం హేయమితి నిశ్చిత్య శామ్యతి ॥

అనిత్యము ఈ జగము అంతయును
తాపత్రయముచే దూషితమ్ము గూడ
అసారమ్ము నిందితమ్ము హేయమ్ము గూడ
ఇట్లు నిశ్చయించ శాంతి యందుచుండు **IX-3**

4. కోఽసౌ కాలో వయః కిం వా యత్ర ద్వన్ద్వాని నో నృణామ్ ।
తాన్యుపేక్ష్య యథాప్రాప్తవర్తీ సిద్ధిమవాప్నుయాత్ ॥

ఏ కాలము మరి ఏ వయసు అదియ
ఎపుడు నరునకు ద్వంద్వములు లేక యుండు?
వాని నుపేక్షించి ఎట్లు ప్రాప్తించినట్లు వర్తించు నరుడు
సిద్ధిని నిశ్చయముగ దాను పొందుచుండు **IX-4**

5. నానా మతం మహర్షీణాం సాధూనాం యోగినాం తథా ।
దృష్ట్వా నిర్వేదమాపన్నః కో న శామ్యతి మానవః ॥

నానా మతములు మహర్షులైన వారి
సాధులైన వారి మరి యోగులైన వారి కూడ
చూసి విని మరి నిర్వేదమందినట్టి నరుడు
ఎందుకు శాంతినందదు మరి నిజము చూడ **IX-5**

6. కృత్వా మూర్తిపజ్ఞానం చైతన్యస్య న కిం గురుః ।
నిర్వేదసమతాయుక్త్యా యస్తారయతి సంసృతేః ॥

చైతన్యము యొక్క పూర్తి రూపమును
తెలిసినట్టి జ్ఞాని ఎందుకు గురువు కాలేడు
నిర్వేద సమతా యుక్తుడైన యట్టి యతడు
సంసారమును తరించినట్టి విదుడు **IX-6**

7. పశ్య భూతవికారాంస్త్వం భూతమాత్రాన్ యథార్థతః ।
తత్క్షణాద్ బన్ధనిర్ముక్తః స్వరూపస్థో భవిష్యసి ॥

భూత వికారమ్ము యనుచు భూత మాత్రమ్మె యనుచు
నిన్ను నీవు చూచుకొనిన యపుడు
తక్షణమె బంధ ముక్తుండవగుచు
స్వరూపస్థుడవగుదువోయి నిజము IX-7

8. వాసనా ఏవ సంసార ఇతి సర్వా విముఞ్చ తాః ।
తత్త్యాగో వాసనాత్యాగాత్స్థితిరద్య యథా తథా ॥

వాసనలె సంసారమ్ము యనుచు
తెలిసి వానినన్నిటి వదలుమోయి
వాసనలు వీడిన సంసారము వదలిపోవు
అంత యథాతథముగ యుండు నీవు IX-8

*ఇది అష్టావక్రగీత యందు **"నిర్వేదము"** అను తొమ్మిదవ అధ్యాయము.*

# X. వైరాగ్యము

**అష్టావక్ర ఉవాచ :**

**అష్టావక్ర మహర్షి ఇట్లనియె :**

1. విహాయ వైరిణం కామమర్థం చానర్థసఙ్కులమ్ ।
ధర్మమప్యేతయోర్హేతుం సర్వత్రానాదరం కురు ॥

విడచి కామము వైరి యైన దాని
అర్థమును అనర్థ సంకులమైన దాని
ధర్మమును వీని హేతువైన దాని కూడ
అంతటిని అనాదరమ్ము చేయవోయి **X-1**

2. స్వప్నేన్ద్రజాలవత్ పశ్య దినాని త్రీణి పఞ్చ వా ।
మిత్రక్షేత్రధనాగార దారాదాయాదిసమ్పదః ॥

స్వప్నము ఇంద్రజాలమ్ము వోలె చూడు
మూడొ ఐదొ దినములుండు వాని
మిత్రులు భూములు ధనము గృహము మరియు
దారా దాయాది సంపదలన్ని గూడ **X-2**

3. యత్ర యత్ర భవేత్తృష్ణా సంసారం విద్ధి తత్ర వై ।
ప్రౌఢవైరాగ్యమాశ్రిత్య వీతతృష్ణః సుఖీ భవ ॥

యెచట యెచట తృష్ణ మొలచుచుండు
అచట అచట సంసారము కలుగుచుండు
ప్రౌఢ వైరాగ్యమును ఆశ్రయించి
తృష్ణ వీడి సుఖముండు నీవు **X-3**

4. తృష్ణామాత్రాత్మకో బన్ధస్తన్నాశో మోక్ష ఉచ్యతే ।
భవాసంసక్తిమాత్రేణ ప్రాప్తితుష్టిర్ముహుర్ముహుః ॥

తృష్ణా మాత్రాత్మకమ్ము బంధమ్ము
అది నాశమైన మోక్ష మందురు
భావాసంసక్తి వలన తండ్రి !
తుష్టి ప్రాప్తి యగును మరల మరల **X-4**

5. త్వమేకశ్చేతనః శుద్ధో జడం విశ్వమసత్తథా ।
అవిద్యాపి న కిఞ్చిత్సా కా బుభుత్సా తథాపి తే ॥

నీవు ఒకనివి శుద్ధ చైతన్యమ్ము చూడ
విశ్వము జడము మరి అసత్తు గూడ
అవిద్య యది నిజముగ లేనె లేదు
ఇక తెలిసికొనుటకు ఏమి కోరెదవు నీవు? **X-5**

6. రాజ్యం సుతాః కలత్రాణి శరీరాణి సుఖాని చ ।
సంసక్తస్యాపి నష్టాని తన జన్మని జన్మని ॥

రాజ్యమ్ము సుతులు కళత్రమ్ము
శరీరము సుఖములన్ని గూడ
సంసక్తి యున్నను నష్టమగుచు నుండు
నీకు జన్మ జన్మకు మరల మరల **X-6**

7. అలమర్థేన కామేన సుకృతేనాపి కర్మణా ।
ఏభ్యః సంసారకాన్తారే న విశ్రాన్తమభూన్ మనః ॥

చాలు ఇక అర్థమ్ము కామమ్ములన్ని
సుకృతమగు కర్మలన్ని గూడ
ఇవి సంసార కాంతారములు తండ్రి !
మనసుకు వీని యందు విశ్రాంతి లేదు X-7

8. కృతం న కతి జన్మాని కాయేన మనసా గిరా ।
దుఃఖమాయాసదం కర్మ తదద్యాప్యుపరమ్యతామ్ ॥

ఎన్ని జన్మములందు చేయలేదు
కర్మలు కాయమ్ము మనసు వాక్కు చేత
దుఃఖమాయాసము నిచ్చు కర్మ లెపుడు
ఇపుడైన ఉపరమించి ఉండవోయి X-8

*ఇది అష్టావక్రగీత యందు **"వైరాగ్యము"** అను పదవ అధ్యాయము.*

# XI. నిర్వాసన

**అష్టావక్ర ఉవాచ :**

1. భావాభావవికారశ్చ స్వభావాదితి నిశ్చయీ ।
నిర్వికారో గతక్లేశః సుఖేనైవోపశామ్యతి ॥

**అష్టావక్ర మహర్షి ఇట్లనియె :**

భావాభావ వికారమ్ము లన్ని
స్వభావము వల్ల యని నిశ్చయించి నతడు
నిర్వికారుండు గతక్లేశుండు యగుచు
సుఖముగ ఉపశమనమ్ము నందు **XI-1**

2. ఈశ్వరః సర్వనిర్మాతా నేహాన్య ఇతి నిశ్చయీ ।
అన్తర్గలితసర్వాశః శాన్తః క్వాపి న సజ్జతే ॥

ఈశ్వరుడు సర్వ నిర్మాత యనుచు
అంతకన్న వేరేది లేదని నిశ్చయించి నతడు
అన్ని కోర్కెలు లోపలనె కరిగిపోయి
శాంతినందును దేని యందు అంటుచెందకుండు **XI-2**

3. ఆపదః సమ్పదః కాలే దైవాదేవేతి నిశ్చయీ ।
తృప్తః స్వస్థేన్ద్రియో నిత్యం న వాఞ్ఛతి న శోచతి ॥

ఆపద సంపదలు కలుగు కాలప్రవాహమందు
దైవము వల్లెనె యని నిశ్చయించి నతడు
తృప్తినంది ఎపుడు స్వస్థేంద్రియముల తోడ నుండు
వాంఛించడతడు శోకించడతడు **XI-3**

4. సుఖదుఃఖే జన్మమృత్యూ దైవాదేవేతి నిశ్చయీ ।
సాధ్యాదర్శీ నిరాయాసః కుర్వన్నపి న లిప్యతే ॥

సుఖ దుఃఖములు మరి జన్మ మృత్యు
దైవము వల్లనె యని నిశ్చయించి నతడు
సాధ్యముల చూడక నిరాయసుడగును
ఏమి చేసినను అంటు చెందకుండు **XI-4**

5. చిన్తయా జాయతే దుఃఖం నాన్యథేహేతి నిశ్చయీ ।
తయా హీనః సుఖీ శాన్తః సర్వత్ర గలితస్పృహః ॥

చింత వల్లనె దుఃఖము కలుగుచుండు
వేరేమి లేదని నిశ్చయించి నతడు
దుఃఖము లేక సుఖవానుడు శాంతుడగును
అతనికి అన్నిచోట్ల కోరికలు కరిగిపోవు **XI-5**

6. నాహం దేహో న మే దేహో బోధోఽహమితి నిశ్చయీ ।
కైవల్యమివ సమ్ప్రాప్తో న స్మరత్యకృతం కృతమ్ ॥

నేను దేహమును కాదు నాది దేహము కాదు
బోధ స్వరూపము నేనని నిశ్చయించి నతడు
కైవల్యము సంప్రాప్తించినట్లు
చేసినది చేయనివి స్మరించబోదు **XI-6**

7. ఆబ్రహ్మస్తమ్బపర్యన్తమహమేవేతి నిశ్చయీ ।
నిర్వికల్పః శుచిః శాన్తః ప్రాప్తాప్రాప్తవినిర్వృతః ॥

బ్రహ్మ నుండి గడ్డిపరక వరకు
నేనె యని నిశ్చయించి నతడు
నిర్వికల్పుడు శుచీ శాంతుడగుచు
ప్రాప్తాప్రాప్తముల నుండి వేరు యగును XI-7

8. నానాశ్చర్యమిదం విశ్వం న కిఞ్చిదితి నిశ్చయీ ।
నిర్వాసనః స్ఫూర్తిమాత్రో న కిఞ్చిదివ శామ్యతి ॥

చాల ఆశ్చర్యము ఈ జగము యంతయును
కొంచెము గూడ ఏది లేదు అని నిశ్చయించి నతడు
నిర్వాసనతో స్ఫూర్తి మాత్రుడగుచు
ఏది యైనను లేనట్లు శమించుచుండు XI-8

*ఇది అష్టావక్రగీత యందు **"నిర్వాసన"** అను పదకొండవ అధ్యాయము.*

# XII. స్వాస్థితుడు

**జనక ఉవాచ :**

1. కాయకృత్యాసహః పూర్వం తతో వాగ్విస్తరాసహః ।
అథ చిన్తాసహస్తస్మాద్ ఏవమేవాహమాస్థితః ॥

**జనక రాజర్షి ఇట్లనియె :**

కాయ కృత్యములు సహించలేక మొదలు
వాగ్విస్తరమును సహించలేక పిదప
చింతనను గూడ సహించలేను ఇపుడు
కావున నాయందె నేను ఆస్థితుండ నగుదు XII-1

2. ప్రీత్యభావేన శబ్దాదేరదృశ్యత్వేన చాత్మనః ।
విక్షేపైకాగ్రహృదయ ఏవమేవాహమాస్థితః ॥

శబ్దాదుల యందు ప్రీతి లేక యుండి
ఆత్మ అదృశ్యమగుట వలన
విక్షేప హృదయమ్ము ఏకాగ్రమ్ము నాయె
కావున నాయందె నేను ఆస్థితుండ నగుదు XII-2

3. సమాధ్యాసాదివిక్షిప్తౌ వ్యవహారః సమాధయే ।
ఏవం విలోక్య నియమమేవమేవాహమాస్థితః ॥

అధ్యాస విక్షిప్తమగుట వలన
వ్యవహారమ్ము సమాధి కొరకు
అట్టి నియమము గూడ అవలోకనమ్ము నాయె
కావున నాయందె నేను ఆస్థితుండ నగుదు XII-3

4. హేయోపాదేయవిరహాద్ ఏవం హర్షవిషాదయోః ।
అభావాదద్య హే బ్రహ్మన్న్ ఏవమేవాహమాస్థితః ॥

ఇష్టానిష్టములు రెండు లేక పాయె
హర్ష విషాదములు కూడ లేక యుండె
అభావమ్ము వల్ల నేడు ఓ! బ్రహ్మ! అనుచునుందు
కావున నాయందె నేను ఆస్థితుండ నగుదు XII-4

5. ఆశ్రమానాశ్రమం ధ్యానం చిత్తస్వీకృతవర్జనమ్ ।
వికల్పం మమ వీక్ష్యైతైరేవమేవాహమాస్థితః ॥

ఆశ్రమము అనాశ్రమము మరియు ధ్యానమ్ము
మరి చిత్త స్వీకృతముల వర్జనమ్ము గూడ
నాకు వికల్పములని వీక్షించుచుందు
కావున నాయందె నేను ఆస్థితుండ నగుదు XII-5

6. కర్మానుష్ఠానమజ్ఞానాద్ యథైవోపరమస్తథా ।
బుధ్వా సమ్యగిదం తత్త్వమేవమేవాహమాస్థితః ॥

కర్మానుష్ఠానము అజ్ఞానమ్ము వలన
అట్లె కర్మల ఉపరమణమ్ము గూడ
ఇట్లు పూర్తిగ తత్త్వమ్ము తెలిసి యుండె
కావున నాయందె నేను ఆస్థితుండ నగుదు XII-6

7. అచిన్త్యం చిన్త్యమానోఽపి చిన్తారూపం భజత్యసౌ ।
త్యక్త్వా తద్భావనం తస్మాద్ ఏవమేవాహమాస్థితః ॥

అచింత్యమ్ము చింత్యమానమ్ము చూడ
అయినను చింతా రూపమగుచునుండు
అట్టి భావనమ్ము వదిలి వేసి యుంటి
కావున నాయందె నేను ఆస్థితుండ నగుదు **XII-7**

8. ఏవమేవ కృతం యేన స కృతార్థో భవేదసౌ ।
ఏవమేవ స్వభావో యః స కృతార్థో భవేదసౌ ॥

తన యందె తాను ఆస్థితుండు నెవదు
అతడు కృతార్థుడు యగుచు నుండు
అట్లు స్వాస్థిత స్వభావము కలవాడు యెవడు
అతడు కృతార్థుడు యగుచు నుండు **XII-8**

*ఇది అష్టావక్రగీత యందు **"స్వాస్థితుడు"** అను పదిరెండవ అధ్యాయము.*

# XIII. నిజానందము

**జనక ఉవాచ :**

**జనక రాజర్షి ఇట్లనియె :**

1. అకిఞ్చనభవం స్వాస్థ్యం కౌపీనత్వేఽపి దుర్లభమ్ ।
త్యాగాదానే విహాయాస్మాదహమాసే యథాసుఖమ్ ॥

వేరేమి లేదను చైతన్య సౌఖ్యమ్ము నంది
కౌపీనము వల్ల గూడ దుర్లభమైన దాని
పట్టు విడుపులు రెండు లేక యుండి
నిజానందము నందు యుందు నేను XIII-1

2. కుత్రాపి ఖేదః కాయస్య జిహ్వా కుత్రాపి ఖిద్యతే ।
మనః కుత్రాపి తత్త్యక్త్వా పురుషార్థే స్థితః సుఖమ్ ॥

ఒకపుడు యుండు కాయ ఖేదమ్ము
ఒకపుడు యుండు జిహ్వా ఖేదమ్ము
ఒకపుడు యుండు మనోఖేదమ్ము
ఇవియన్ని పూర్తిగ వదిలి వేసి
మోక్షమున సుఖముందు నేను XIII-2

3. కృతం కిమపి నైవ స్యాద్ ఇతి సఞ్చిన్త్య తత్త్వతః ।
యదా యత్కర్తుమాయాతి తత్ కృత్వాసే యథాసుఖమ్ ॥

చేసినది ఏమి లేదు యనుచు నుండి
అది తత్త్వముగ పూర్తి తెలిసి యుండి
ఏది చేయవలసినది అది చేయుచుండి
నిజానందము నందు యుందు నేను XIII-3

4. కర్మనైష్కర్మ్యనిర్బన్ధభావా దేహస్థయోగినః ।
సంయోగాయోగవిరహాదహమాసే యథాసుఖమ్ ॥

కర్మ నైష్కర్మ నిర్బంధ భావమ్ము తోడ
యుందురు దేహస్థ యోగులు యైన వారు
సంయోగ వియోగముల రెండు విడచి
నిజానందము నందు యుందు నేను XIII-4

5. అర్థానర్థౌ న మే స్థిత్యా గత్యా న శయనేన వా ।
తిష్ఠన్ గచ్ఛన్ స్వపన్ తస్మాదహమాసే యథాసుఖమ్ ॥

అర్థానర్థములు ఏవి లేవు నాకు
ఉందుచు పోవుచు శయనించుచును గూడ
కూర్చుండుచు నడచుచు కలలు కనుచు గూడ
నిజానందము నందు యుందు నేను XIII-5

6. స్వపతో నాస్తి మే హానిః సిద్ధిర్యత్నవతో న వా ।
నాశోల్లాసౌ విహాయాస్మాదహమాసే యథాసుఖమ్ ॥

నిద్రించునపుడు నాకు హాని లేదు
యత్నించునపుడు లాభమ్ము లేదు
నష్టము ఉల్లాసముల విడచి వేసి
నిజానందము నందు యుందు నేను XIII-6

7. సుఖాదిరూపా నియమం భావేష్వాలోక్య భూరిశః ।
శుభాశుభే విహాయాస్మాదహమాసే యథాసుఖమ్ ॥

వివిధ సుఖముల రూపము మారుచుందు
వేరు వేరు స్థితులందు మరల మరల
శుభాశుభముల రెంటి వదిలి వేసి
నిజానందము నందు యుందు నేను XIII-7

ఇది అష్టావక్రగీత యందు ***"నిజానందము"*** అను
పదమూడవ అధ్యాయము.

# XIV. క్ష్మీణ సంస్మరుణుడు

| జనక ఉవాచ : | జనక రాజర్షి ఇట్లనియె : | |
|---|---|---|
| 1. ప్రకృత్యా శూన్యచిత్తో యః ప్రమాదాద్ భావభావనః ।<br>నిద్రితో బోధిత ఇవ క్షీణసంస్మరణో హి సః ॥ | సహజముగ శూన్య చిత్తుడతడు<br>ప్రమాదము వల్ల భావముల భావించు నతడు<br>నిద్రించినను మేల్కొని యుండు నతడు<br>ఎపుడును క్షీణ సంస్మరుణుడైన యతడు | XIV-1 |
| 2. క్వ ధనాని క్వ మిత్రాణి క్వ మే విషయదస్యవః ।<br>క్వ శాస్త్రం క్వ చ విజ్ఞానం యదా మే గలితా స్పృహా ॥ | ధనములెక్కడ మిత్రులెక్కడ<br>విషయ చోరులును ఇంక నెక్కడ<br>శాస్త్రమెక్కడ విజ్ఞానమెక్కడ<br>నాకు కోర్కెలు కరిగినప్పుడు | XIV-2 |
| 3. విజ్ఞాతే సాక్షిపురుషే పరమాత్మని చేశ్వరే ।<br>నైరాశ్యే బన్ధమోక్షే చ న చిన్త ముక్తయే మమ ॥ | సాక్షి పురుషుని తెలిసినప్పుడు<br>పరమాత్మ నీశ్వరు తెలిసినప్పుడు<br>ఆశ బంధ మోక్షములు లేని యప్పుడు<br>ముక్తి గూర్చి చింత నాకు యెందుకు | XIV-3 |
| 4. అన్తర్వికల్పశూన్యస్య బహిః స్వచ్ఛన్దచారిణః ।<br>భ్రాన్తస్యేవ దశాస్తాస్తాస్తాదృశా ఏవ జానతే ॥ | అంతర్వికల్ప శూన్యుడైన వాని<br>బాహ్యముగ స్వచ్ఛంద చారియైన వాని<br>భ్రాంతుని వలె అట్లిల్లు తిరుగు వాని<br>వాని వంటి వాడె పూర్తిగ తెలిసి యుండు | XIV-4 |

*ఇది అష్టావక్రగీత యందు "**క్షీణ సంస్మరుణుడు**" అను*
*పదునాలుగవ అధ్యాయము.*

# XV. జ్ఞాన స్వరూపము

**అష్టావక్ర ఉవాచ :**

**అష్టావక్ర మహర్షి ఇట్లనియె :**

1. యథాతథోపదేశేన కృతార్థః సత్త్వబుద్ధిమాన్ ।
ఆజీవమపి జిజ్ఞాసుః పరస్తత్ర విముహ్యతి ॥

యథాతథా ఉపదేశమ్ము వల్ల
కృతార్థుడు సత్త్వబుద్ధి మానుడగును
జీవన పర్యంతము జిజ్ఞాసు యతడు
ఇతరులు మోహము చెందుచుంద్రు **XV-1**

2. మోక్షో విషయవైరస్యం బన్ధో వైషయికో రసః ।
ఏతావదేవ విజ్ఞానం యథేచ్ఛసి తథా కురు ॥

విషయ వైరస్యమ్ము మోక్షమదియ
విషయములందు రసము బంధమదియ
ఇదియె విజ్ఞానము అని తెలిసికొనుచు
యిష్టము వచ్చినట్లు చేయవచ్చు నీవు **XV-2**

3. వాగ్మిప్రాజ్ఞామహోద్యోగం జనం మూకజడాలసమ్ ।
కరోతి తత్త్వబోధోఽయమతస్త్యక్తో బుభుక్షభిః ॥

వాగ్మి విజ్ఞాని గొప్ప కార్యములు చేయుచుండు నరుని
మూగవానిగ జడునిగ నిర్వేదిగ చేయుచుండు
జ్ఞానబోధ తత్త్వబోధ మరియు ఆత్మబోధ
నిరపేక్షతో సుఖముండు నీవు **XV-3**

4. న త్వం దేహో న తే దేహో భోక్తా కర్తా న వా భవాన్ ।
చిద్రూపోఽసి సదా సాక్షీ నిరపేక్షః సుఖం చర ॥

నీవు దేహము కాదు నీది దేహము కాదు
భోక్తవు కర్తవు గాని కాదు నీవు
చిద్రూపుడు సదా సాక్షివి నీవు వినుము
నిరపేక్షతో సుఖముండు నీవు **XV-4**

5. రాగద్వేషౌ మనోధర్మౌ న మనస్తే కదాచన ।
నిర్వికల్పోఽసి బోధాత్మా నిర్వికారః సుఖం చర ॥

రాగ ద్వేషములు మనోధర్మమోయి
నీకు మనసు ఎప్పుడును లేదు
నిర్వికల్పుడవు బోధాత్మ నీవు
నిర్వికారుడవై సుఖముండు నీవు **XV-5**

6. సర్వభూతేషు చాత్మానం సర్వభూతాని చాత్మని ।
విజ్ఞాయ నిరహఙ్కారో నిర్మమస్త్వం సుఖీ భవ ॥

సర్వ భూతములను తన యందు బాగ
సర్వ భూతములను తన యందు కూడ
చూచుచు నిరహంకారుండవగుచు
నిర్మమత్వముతో సుఖముండు నీవు **XV-6**

7. విశ్వం స్ఫురతి యత్రేదం తరఙ్గా ఇవ సాగరే ।
తత్త్వమేవ న సన్దేహశ్చిన్మూర్తే విజ్వరో భవ ॥

ఈ విశ్వము స్ఫురించు దేని యందు
సాగరమునందు అలల వోలె
అదియె నీవు సందేహమ్ము లేదు
ఓ ! చిన్మూర్తి ! జ్వరము వీడు మిపుడు XV-7

8. శ్రద్ధస్వ తాత శ్రద్ధస్వ నాత్ర మోహం కురుష్వ భోః ।
జ్ఞానస్వరూపో భగవానాత్మా త్వం ప్రకృతేః పరః ॥

శ్రద్ధతో నుండు నాయన ! శ్రద్ధతో నుండు
దీని గూర్చి మోహమందకోయి
జ్ఞాన స్వరూపము భగవానుడవు నీవు
ఆత్మవు ప్రకృతి కన్న పరము నీవు XV-8

9. గుణైః సంవేష్టితో దేహస్తిష్ఠత్యాయాతి యాతి చ ।
ఆత్మా న గన్తా నాగన్తా కిమేనమనుశోచసి ॥

గుణ సంయోగమైన దేహమ్ము చూడ
కలుగును ఉండును మరి పోవుచుండు గూడ
ఆత్మ రాదు పోదు మరి ఎపుడు గూడ
దీని గూర్చి ఇక నీకు శోకమేల ? XV-9

10. దేహస్తిష్ఠతు కల్పాన్తం గచ్ఛత్వద్యైవ వా పునః ।
క్వ వృద్ధిః క్వ చ వా హానిస్తవ చిన్మాత్రరూపిణః ॥

దేహముండు గాక కల్పాంతమ్ము వరకు
లేక ఇపుడె వెడలి పోవు గాక
ఏది వృద్ధి నీకు ఏది హాని నీకు
చిన్మాత్ర రూపము చిరము నీవు XV-10

11. త్వయ్యనన్తమహామ్భోధౌ విశ్వవీచిః స్వభావతః ।
ఉదేతు వాస్తమాయాతు న తే వృద్ధిర్న వా క్షతిః ॥

నీవు అనెడు మహాంభోధి నందు
విశ్వవీచులు స్వభావమ్ము వలన
ఉదయించు అస్తమించుచుండు
కాని నీకు వృద్ధి లేదు క్షయము లేదు XV-11

12. తాత చిన్మాత్రరూపోఽసి న తే భిన్న మిదం జగత్ ।
అతః కస్య కథం కుత్ర హేయోపాదేయకల్పనా ॥

నాయన ! చిన్మాత్ర రూపమ్ము నీవు
నీకు భిన్నము ఈ జగము కాదు
అంత ఎవరిది ఏమి ఎచట నోయి
వలదను కావలెనను విచార శ్రేణి ? XV-12

13. ఏకస్మిన్నవ్యయే శాన్తే చిదాకాశేఽమలే త్వయి ।
కుతో జన్మ కుతో కర్మ కుతోఽహఙ్కార ఏవ చ ॥

ఒక అవ్యయ పరమ శాంతమైన
చిదాకాశము అమలమైన నీకు చూడ
ఎచట జన్మ మరి ఎచట కర్మ
ఎచట అహంకారమ్ము గూడ XV-13

14. యత్త్వం పశ్యసి తత్రైకస్త్వమేవ ప్రతిభాససే ।
కిం పృథక్ భాసతే స్వర్ణాత్ కటకాఙ్గదనూపురమ్ ॥

ఏది నీవు చూచుచున్నావు అచట
ఒక నీవె ప్రతిభాసించుచుందు వోయి
మేరేమి ప్రతిభాసించు బంగారు కాక
కంకణములు అంగదములు నూపురమ్ము లందు XV-14

15. అయం సోఽహమయం నాహం విభాగమితి సన్త్యజ ।
సర్వమాత్మేతి నిశ్చిత నిఃసఙ్కల్పః సుఖీ భవ ॥

ఇది నేను ఇది నేను కాదు
అను ఇట్టి విభాగము సంత్యజించు
సర్వ మాత్మయని నిశ్చయించి
నిస్సంకల్పముతో సుఖముండవోయి XV-15

16. తవైవాజ్ఞానతో విశ్వం త్వమేకః పరమార్థతః ।
త్వత్తోఽన్యో నాస్తి సంసారీ నాసంసారీ చ కశ్చన ॥

నీయందె అజ్ఞానము వల్ల విశ్వమగుపించు
నీవు ఒక్కరుండవు పరమార్థమ్ము జూడ
నీకన్న వేరు ఎవరు లేరు సంసారియైన
అసంసారియైన నిజము ఎపుడు గూడ XV-16

17. భ్రాన్తిమాత్రమిదం విశ్వం న కిఞ్చిదితి నిశ్చయీ ।
నిర్వాసనః స్ఫూర్తిమాత్రో న కిఞ్చిదివ శామ్యతి ॥

భ్రాంతి మాత్రమె ఈ విశ్వమంతయును
ఏ కొంచెము లేదని నిశ్చయించి నతడు
నిర్వాసనతో స్ఫూర్తి మాత్రుడగుచు
ఏ కొంచెముయు లేనట్లు శాంతి నందు XV-17

18. ఏక ఏవ భవామ్భోధావాసీదస్తి భవిష్యతి ।
న తే బన్ధోఽస్తి మోక్షో వా కృతకృత్యః సుఖం చర ॥

ఒకటె యైన భవాంభోధి యందు
ఒకటియె వున్నది, వుండును, వుండబోవు
నీకు బంధమ్ము లేదు మోక్షమ్ము లేదు
కృతకృత్యుడవై సుఖముండు నీవు XV-18

19. మా సఙ్కల్పవికల్పాభ్యాం చిత్తం క్షోభయ చిన్మయ ।
ఉపశామ్య సుఖం తిష్ఠ స్వాత్మన్యానన్దవిగ్రహే ॥

సంకల్ప వికల్పములు వదిలి వేసి
ఓ ! చిన్మయ ! చిత్త క్షోభ లేకుండ యుండు
ఉపశమించి సుఖముండు నీవు
స్వాత్మానంద విగ్రహమగుచునుండి XV-19

20. త్యజైవ ధ్యానం సర్వత్ర మా కిఞ్చిద్ హృది ధారయ ।
ఆత్మా త్వం ముక్త ఏవాసి కిం విమృశ్య కరిష్యసి ॥

త్యజించు సర్వత్ర ధ్యానమును కూడ
హృదయమున కొంచెమైన ధరించకోయి
ఆత్మ నీవు ముక్తుడవై యున్నావు నీవు
దేనిని విమర్శ చేయగలవు ఇపుడు XV-20

ఇది అష్టావక్రగీత యందు ***"జ్ఞాన స్వరూపము"*** అను
పదునైదవ అధ్యాయము.

# XVI. నిర్వృతి

**అష్టావక్ర ఉవాచ :**

1. ఆచక్ష్వ శృణు వా తాత నానాశాస్త్రాణ్యనేకశః ।
తథాపి న తవ స్వాస్థ్యం సర్వవిస్మరణాద్ ఋతే ॥

2. భోగం కర్మ సమాధిం వా కురు విజ్ఞ తథాపి తే ।
చిత్తం నిరస్తసర్వాశమత్యర్థం రోచయిష్యతి ॥

3. ఆయాసాత్సకలో దుఃఖీ నైనం జానాతి కశ్చన ।
అనేనైవోపదేశేన ధన్యః ప్రాప్నోతి నిర్వృతిమ్ ॥

4. వ్యాపారే ఖిద్యతే యస్తు నిమేషోన్మేషయోరపి ।
తస్యాలస్య ధురీణస్య సుఖం నాన్యస్య కస్యచిత్ ॥

5. ఇదం కృతమిదం నేతి ద్వన్ద్వైర్ముక్తం యదా మనః ।
ధర్మార్థకామమోక్షేషు నిరపేక్షం తదా భవేత్ ॥

6. విరక్తో విషయద్వేష్టా రాగీ విషయలోలుపః ।
గ్రహమోక్షవిహీనస్తు న విరక్తో న రాగవాన్ ॥

**అష్టావక్ర మహర్షి ఇట్లనియె :**

నాయన ! చెప్పుము లేక వినుము నీవు
వివిధ శాస్త్రములు అనేక ప్రకారమైన వాని
అయినను నీకు స్వాస్థ్య మంద బోదు
అవి యన్ని విస్మరించనంత దనుక **XVI-1**

భోగమును కర్మను సమాధినైన గాని
చేయుచున్నను ఓ ! జ్ఞాన స్వరూప !
నీ చిత్తము అన్ని కోరికలు వదలి వేసి
అత్యానందము పొంద చూచుచుండు **XVI-2**

ఆయాసము వల్ల అందరు దుఃఖమందుచుంద్రు
దీని గూర్చి ఎవరు కూడ నిజము తెలియకుంద్రు
ఈ ఉపదేశము విని తెలిసికొన్నవాడు
ధన్యుడగుచు నిర్వృతి చెందుచుండు **XVI-3**

కన్నులు మూసి తెరుచుట యందు గూడ
ఎవరు ఏ మాత్రము రుచియుంచబోడు
అట్టి అలస్యధురీణుడైన యుదాసీనుడైన యతడు
సుఖమందుచుండు మరి వేరు ఎవరు కాదు **XVI-4**

ఎపుడు ఇది చేయబడినది ఇది చేయవలయు
అనెడు ద్వందముల నుండి మనము ముక్తి చెందుచుండు
అపుడు ధర్మార్థ కామ మోక్షముల గూర్చి
నిరపేక్ష పూర్తిగ కలుగుచుండు నిజము **XVI-5**

విషయ వాంఛ లేక విరాగి యగును
విషయ వాంఛలున్న రాగి యగును
పట్టువిడుపులు ఏమాత్రము లేనివాడు
రాగి కాదు మరి విరాగి కూడ కాదు **XVI-6**

7. హేయోపాదేయతా తావత్సంసారవిటపాఙ్కురః ।
స్పృహా జీవతి యావద్ వై నిర్విచారదశాస్పదమ్ ॥

ఇష్టానిష్టములు యున్నంత వరకు
సంసార వృక్షాంకురము జీవించి యుండు
స్పృహ కూడ అంత వరకు జీవించి యుండు
అజ్ఞాన దశ కూడ జీవించి యుండు **XVI-7**

8. ప్రవృత్తౌ జాయతే రాగో నిర్వృత్తౌ ద్వేష ఏవ హి ।
నిర్ద్వన్ద్వో బాలవద్ ధీమాన్ ఏవమేవ వ్యవస్థితః ॥

ప్రవృత్తిన రాగ ముద్భవించుచుండు
నివృత్తిన ద్వేష ముదయించుచుండు
నిర్ద్వందమున ధీమానుడు బాలుండుబోలె
ఇట్లిట్లె వ్యవస్థితుండు యగుచునుండు **XVI-8**

9. హాతుమిచ్ఛతి సంసారం రాగీ దుఃఖజిహాసయా ।
వీతరాగో హి నిర్దుఃఖస్తస్మిన్నపి న ఖిద్యతి ॥

సంసారమును వదల గోరుచుండు
రాగి దుఃఖమును దూరమ్ము చేయ
వీతరాగుడు దుఃఖము చెందకుండు
దుఃఖమున మునిగి యున్న కూడ **XVI-9**

10. యస్యాభిమానో మోక్షేఽపి దేహేఽపి మమతా తథా ।
న చ జ్ఞానీ న వా యోగీ కేవలం దుఃఖభాగసౌ ॥

ఎవరు మోక్షమును కోరుచుండు
ఎవరు దేహము తనదని భావించుచుండు
అతడు జ్ఞాని కాదు మరి యోగి కాదు
కేవలము దుఃఖభాగుడతడు **XVI-10**

11. హరో యద్యుపదేష్టా తే హరిః కమలజోఽపి వా ।
తథాపి న తవ స్వాథ్యం సర్వవిస్మరణాదృతే ॥

గురువు హరుడైన హరియైన గూడ
లేక విరించి యైనయంత గూడ
నీకు స్వాస్థ్యము యుండబోదు
సర్వము విస్మరణ చేయకుండ **XVI-11**

ఇది అష్టావక్రగీత యందు ***"నిర్వృతి"*** అను
పదునారవ అధ్యాయము.

# XVII. కైవల్యము

**అష్టావక్ర ఉవాచ :**

**అష్టావక్ర మహర్షి ఇట్లనియె :**

**1.** తేన జ్ఞానఫలం ప్రాప్తం యోగాభ్యాసఫలం తథా ।
తృప్తః స్వచ్ఛేన్ద్రియో నిత్యమేకాకీ రమతే తు యః ॥

ఎవరు జ్ఞానము నంది యుండు
అట్లె యోగాభ్యాస ఫలము కూడ
నిత్య మేకాకియై రమించు నతడు
స్వచ్ఛేంద్రియములతో తృప్తితోడ కూడ **XVII-1**

**2.** న కదాచిజ్జగత్యస్మిన్ తత్త్వజ్ఞో హన్త ఖిద్యతి ।
యత ఏకేన తేనేదం పూర్ణం బ్రహ్మాణ్డమణ్డలమ్ ॥

అహో ! ఎపుడు కూడ ఈ జగము నందు
తత్త్వజ్ఞుడు ఖేదమందకుండు
అతడు తానొకడె ఇది యంత నిండు
పూర్ణ బ్రహ్మాండ మండలమ్ము యంత **XVII-2**

**3.** న జాతు విషయాః కేఽపి స్వారామం హర్షయన్త్యమీ ।
సల్లకీపల్లవప్రీతమివేభం నిమ్బపల్లవాః ॥

ఎపుడు కూడ విషయముల చేరబోదు
స్వారామమున హర్షమందు నతడు
తియ్యని మెత్తని ఆకుల రుచి తెలిసినపుడు
కరి వేపాకుల వదలివేయునట్లు **XVII-3**

**4.** యస్తు భోగేషు భుక్తేషు న భవత్యధివాసితః ।
అభుక్తేషు నిరాకాంక్షీ తాదృశో భవదుర్లభః ॥

ఎవరు అందిన భోగము రుచి వదలి యుండు
ఎవరు అందని భోగముల కాంక్ష లేక యుండు
ఎవరు రుచుల కాంక్షల దాటి యుండు
అటువంటి యతడు దుర్లభ మీ జగమునందు **XVII-4**

**5.** బుభుక్షురిహ సంసారే ముముక్షురపి దృశ్యతే ।
భోగమోక్షనిరాకాంక్షీ విరలో హి మహాశయః ॥

ఈ సంసారమునందు కనిపించుచుంద్రు
బుభుక్షువులు మరియు ముముక్షువులు గూడ
బుభుక్షువు ముముక్షువు కాని యతడు
నిరాకాంక్షి మహాశయుడు చాల యతడు **XVII-5**

**6.** ధర్మార్థకామమోక్షేషు జీవితే మరణే తథా ।
కస్యాప్యుదారచిత్తస్య హేయోపాదేయతా న హి ॥

ధర్మార్థ కామ మోక్షమ్ములందు
జీవన మరణమ్ము లందు గూడ
హేయమ్ము మరి కామమ్ము లేని యతడు
ఉదారచిత్తుడతడు చాల అరుదు **XVII-6**

7. వాఞ్ఛా న విశ్వవిలయే న ద్వేషస్తస్య చ స్థితౌ ।
యథా జీవికయా తస్మాద్ ధన్య ఆస్తే యథా సుఖమ్ ॥

విశ్వ విలయమందు వాంఛలేక
విశ్వస్థితియందు ద్వేషమ్ము లేక
ఎట్లు జీవనమున యగుచు నుండు
అట్లె ఒప్పుకొను ధన్యుడు సుఖము నుండు XVII-7

8. కృతార్థోఽనేన జ్ఞానేనేత్యేవం గలితధీః కృతీ ।
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్న్ అశ్నన్నాస్తే యథా సుఖమ్ ॥

కృతార్థుడగుచు ఈ జ్ఞానమ్ము వలన
మనసు కరిగి సంతృప్తినంది
చూచుచు వినుచు స్పర్శించిగూడ
తినుచు ఆఘ్రాణించుచు సుఖముండు నతడు XVII-8

9. శూన్యా దృష్టిర్వృథా చేష్టా వికలానీన్ద్రియాణి చ ।
న స్పృహా న విరక్తిర్వా క్షీణసంసారసాగరే ॥

శూన్య దృష్టి వృథా చేష్టలును చూడ
వికలేంద్రియములును గూడ కలిగి
స్పృహ మరి విరక్తి లేక యుండు
క్షీణ సంసారసాగరమైన యతడు XVII-9

10. న జాగర్తి న నిద్రాతి నోన్మీలతి న మీలతి ।
అహో పరదశా క్వాపి వర్తతే ముక్తచేతసః ॥

తెలివిలోనుండడు నిద్రించడతడు
కన్నులు మూయడు తెరువడతడు
పరదశన వర్తించు నెచటనైన
ముక్త చేతసుడైన యతడు దాను XVII-10

11. సర్వత్ర దృశ్యతే స్వస్థః సర్వత్ర విమలాశయః ।
సమస్తవాసనా ముక్తో ముక్తః సర్వత్ర రాజతే ॥

అన్నిచోట్ల నగుపించు స్వస్థుడగుచు
సర్వత్ర విమలాశయుండు యతడు
సమస్త వాసనా ముక్తుడతడు
ముక్తుడు సర్వత్ర రాజిల్లుచుండు XVII-11

12. పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్న్ అశ్నన్ గృహ్ణన్ వదన్ వ్రజన్ ।
ఈహితానీహితైర్ముక్తో ముక్త ఏవ మహాశయః ॥

చూచుచు వినుచు స్పర్శించుచు ఆఘ్రాణించుచున్న
తినుచు గ్రహించుచు వదించుచు వసించుచున్న
పట్టు విడుపుల నుండి ఎపుడు ముక్తుడగుచు
ముక్తుడే యతడు మరియు మహాశయుడు XVII-12

13. న నిన్దతి న చ స్తౌతి న హృష్యతి న కుప్యతి ।
న దదాతి న గృహ్ణాతి ముక్తః సర్వత్ర నీరసః ॥

నిందించడు స్తుతించడతడు
హర్షించడు కోపించడతడు
ఈయడు తీసుకొనడు యతడు
ముక్తుడు సర్వత్ర నీరసుండు యగును XVII-13

14. సానురాగాం స్త్రియం దృష్ట్వా మృత్యుం వా సముపస్థితమ్ ।
అవిహ్వలమనాః స్వస్థో ముక్త ఏవ మహాశయః ॥

అనురాగవతియైన అతివ దరియున్న యపుడు
మృత్యువు గూడ దరి చేరియున్న యపుడు
విహ్వలమానుడు గాడు స్వస్థుడతడు
ముక్తుడైన యతడు మహాశయుడు XVII-14

15. సుఖే దుఃఖే నరే నార్యాం సమ్పత్సు చ విపత్సు చ ।
విశేషో నైవ ధీరస్య సర్వత్ర సమదర్శినః ॥

సుఖదుఃఖములందు నారీనరుల యందు
సంపదల యందు మరియు ఆపదల యందు
విశేషము లేదు ధీరునకు
సర్వత్ర సమదర్శియతడు XVII-15

16. న హింసా నైవ కారుణ్యం నౌద్ధత్యం న చ దీనతా ।
నాశ్చర్యం నైవ చ క్షోభః క్షీణసంసరణే నరే ॥

హింస లేదు మరి కారుణ్యమ్ము లేదు
ఔద్ధత్వము లేదు మరి దీనత్వమును లేదు
ఆశ్చర్యము లేదు మరి క్షోభ లేదు
క్షీణ సంసారియైన నరున కెపుడు XVII-16

17. న ముక్తో విషయద్వేష్టా న వా విషయలోలుపః ।
అసంసక్తమనా నిత్యం ప్రాప్తాప్రాప్తముపాశ్నుతే ॥

ముక్తుడు విషయ ద్వేష్ట కాదు
మరియు విషయలోలుడును కాదు
అసంసక్త మనముతో నుండు నతడు
ప్రాప్తాప్రాప్తముల యందు నెపుడు XVII-17

18. సమాధానాసమాధానహితాహితవికల్పనాః ।
శూన్యచిత్తో న జానాతి కైవల్యమివ సంస్థితః ॥

సమాధానము అసమాధానమ్ములందు
హితాహిత వికల్పములందు
శూన్యచిత్తుడు ఏమి తెలియకుండు
కైవల్యమున సంస్థితుండు యతడు XVII-18

19. నిర్మమో నిరహఙ్కారో న కిఞ్చిదితి నిశ్చితః ।
అన్తర్గలితసర్వాశః కుర్వన్నపి కరోతి న ॥

నిర్మమత్వముతో నిరహంకారుడతడు
ఏ కొంచెము లేదని నిశ్చయించి నతడు
లోపలనె సర్వాశలు కరిగి యున్న వాడు
చేసినను చేయనట్లె యతడు XVII-19

20. మనఃప్రకాశసంమోహస్వప్న జాడ్య వివర్జితః ।
దశాం కామపి సమ్ప్రాప్తో భవేద్ గలితమానసః ॥

మనోప్రకాశము సమ్మోహము లేని యతడు
స్వప్న జాడ్య వివర్జితుడు యైన యతడు
అవర్ణనీయ దశ ప్రాప్తి చెందుచుండు
గలితమానసుడైయుండు నతడు XVII-20

*ఇది అష్టావక్రగీత యందు **"కైవల్యము"** అను*
*పదునేడవ అధ్యాయము.*

# XVIII. జీవన్ముక్తుడు

| అష్టావక్ర ఉవాచ : | అష్టావక్ర మహర్షి ఇట్లనియె : |
|---|---|
| 1. యస్య బోధోదయే తావత్స్వప్న వద్ భవతి భ్రమః ।<br>తస్మై సుఖైకరూపాయ నమః శాన్తాయ తేజసే ॥ | దేని బోధయైన తక్షణమె చూడ<br>భ్రమ యంత స్వప్నము వలె కరిగిపోవు<br>అట్టి సుఖైక రూప ఆత్మ తత్త్వముకు<br>నతులనిడుదు శాంతతేజ స్వరూపమ్ము కిపుడు XVIII-1 |
| 2. అర్జయిత్వాఖిలాన్ అర్థాన్ భోగానాప్నోతి పుష్కలాన్ ।<br>న హి సర్వపరిత్యాగమన్తరేణ సుఖీ భవేత్ ॥ | ఆర్జించి అఖిల అర్థముల నిహన<br>భోగముల పుష్కలముల పొంది గూడ<br>సర్వ పరిత్యాగము చేయకుండ<br>ఎవరును సుఖమును అందలేరు XVIII-2 |
| 3. కర్తవ్యదుఃఖమార్తణ్డజ్వాలాదగ్ధాన్తరాత్మనః ।<br>కుతః ప్రశమపీయూషధారాసారమృతే సుఖమ్ ॥ | కర్తృత్వ దుఃఖ మార్తాండ జ్వాల వలన<br>అంతరాత్మ దగ్ధమైనట్టి నరున కిలన<br>ప్రశామ్య పీయూష ధారాసారమ్ము యొక్క<br>అమృత సుఖము యెట్లు అందగలదు ? XVIII-3 |
| 4. భవోఽయం భావనామాత్రో న కిఞ్చిత్ పరమార్థతః ।<br>నాస్త్యభావః స్వభావానాం భావాభావవిభావినామ్ ॥ | ఈ భవ సాగరమ్ము భావ మాత్రమ్ము<br>పరమార్థమున ఇది ఏమి లేదు<br>భావాభావ విభావమ్ము లందు<br>ఆత్మకు, స్వభావమునకు అభావమ్ము లేదు XVIII-4 |
| 5. న దూరం న చ సఙ్కోచాల్లబ్ధమేవాత్మనః పదమ్ ।<br>నిర్వికల్పం నిరాయాసం నిర్వికారం నిరఞ్జనమ్ ॥ | దూరమ్ము లేదు సంకోచమ్ము లేదు<br>ఆత్మ పదము దొరకియే యుండు<br>నిర్వికల్పమ్ము నిరాయాసమ్ము ఆత్మ<br>నిర్వికారమ్ము మరి నిరంజనమ్ము XVIII-5 |
| 6. వ్యామోహమాత్రవిరతౌ స్వరూపాదానమాత్రతః ।<br>వీతశోకా విరాజన్తే నిరావరణదృష్టయః ॥ | వ్యామోహమాత్ర విరతుండు యగుచు<br>స్వరూపాదాన మాత్రుండు యగుచు<br>వీతశోకుడై విరాజిల్లుచుండు<br>నిరావరణ దృష్టి కల్గినతడు XVIII-6 |

7. సమస్తం కల్పనామాత్రమాత్మా ముక్తః సనాతనః ।
ఇతి విజ్ఞాయ ధీరో హి కిమభ్యస్యతి బాలవత్ ॥

సమస్తము కల్పనా మాత్రమిదియ
ఆత్మ యుక్తము సనాతనమ్ము
ఇది తెలిసిన ధీరుడైన యతడు
ఏమి అభ్యసించు పిల్లవాని వోలె ? XVIII-7

8. ఆత్మా బ్రహ్మేతి నిశ్చిత్య భావాభావౌ చ కల్పితౌ ।
నిష్కామః కిం విజానాతి కిం బ్రూతే చ కరోతి కిమ్ ॥

ఆత్మ బ్రహ్మముయే యని నిశ్చయించి
భావాభావములు కల్పితమ్ము లనుచు
నిష్కాముండు దానేమి తెలియు
ఏమి చెప్పు మరియు నేమి చేయు ? XVIII-8

9. అయం సోఽహమయం నాహమితి క్షీణా వికల్పనా ।
సర్వమాత్మేతి నిశ్చిత్య తూష్ణీమ్భూతస్య యోగినః ॥

ఇది నేను మరి ఇది నేను కాదు
అను వికల్పములు క్షీణించి పోయి
సర్వమాత్మ యని నిశ్చయించు నతడు
తూష్ణీభూతుడైన యోగి యతడు XVIII-9

10. న విక్షేపో న చైకాగ్ర్యం నాతిబోధో న మూఢతా ।
న సుఖం న చ వా దుఃఖముపశాన్తస్య యోగినః ॥

విక్షేపమ్ము లేదు ఏకాగ్రమ్ము లేదు
జ్ఞానమ్ము లేదు మూఢత్వమ్ము లేదు
సుఖము లేదు మరి దుఃఖమ్ము లేదు
ఉపశాంతుడైన యోగి కెపుడు XVIII-10

11. స్వారాజ్యే భైక్షవృత్తౌ చ లాభాలాభే జనే వనే ।
నిర్వికల్పస్వభావస్య న విశేషోఽస్తి యోగినః ॥

స్వరాజ్యమున భిక్షావృత్తి యందు గూడ
లాభాలాభములు జనములు వనములందు
నిర్వికల్ప స్వభావమ్ముతోన యుండు
విశేషములు లేని వాడు యోగి యతడు XVIII-11

12. క్వ ధర్మః క్వ చ వా కామః క్వ చార్థః క్వ వివేకితా ।
ఇదం కృతమిదం నేతి ద్వన్ద్వైర్ముక్తస్య యోగినః ॥

ధర్మ మెచట మరి కామ మెచట
అర్థ మెచట మరి వివేకమ్ము యెచట
ఇది అయినదనడు అది కాలేదు యనడు
ద్వందముక్తుడైన యోగి యతడు XVIII-12

13. కృత్యం కిమపి నైవాస్తి న కాపి హృది రఞ్జనా ।
యథా జీవనమేవేహ జీవన్ముక్తస్య యోగినః ॥

చేయదగినది కొంచెమైన లేదు
హృదయమున ఎటువంటి రాగమ్ము లేదు
యధాజీవనము జీవించుచుండు నతడు
జీవన్ముక్తుడైన యోగి యతడు XVIII-13

| | |
|---|---|
| 14. క్వ మోహః క్వ చ వా విశ్వం క్వ తద్ ధ్యానం క్వ ముక్తతా ।<br>సర్వసఙ్కల్పసీమాయాం విశ్రాన్తస్య మహాత్మనః ॥ | యోగ మెచట మరి విశ్వ మెచట<br>ఆ ధ్యాన మెచట మరి ముక్తి యెచట<br>సర్వ సంకల్ప రహిత సీమ యందు<br>విశ్రాంతుడైన మహాత్మునికి యెపుడు XVIII-14 |
| 15. యేన విశ్వమిదం దృష్టం స నాస్తీతి కరోతు వై ।<br>నిర్వాసనః కిం కురుతే పశ్యన్న పి న పశ్యతి ॥ | కనిపించు ఈ విశ్వమంతయును<br>లేనెలేదని పూర్తి తెలియు నతడు<br>నిర్వాసన నంది చేయుచుండు నేమి<br>చూచినను చూడకుండు నతడు XVIII-15 |
| 16. యేన దృష్టం పరం బ్రహ్మ సోఽహం బ్రహ్మేతి చిన్తయేత్ ।<br>కిం చిన్తయతి నిశ్చిన్తో ద్వితీయం యో న పశ్యతి ॥ | పరబ్రహ్మమును చూచినతడు<br>ఆ బ్రహ్మ నేనె యని చింతన చేయుచుండు<br>ఏమి చింతించు నిశ్చింతుడైన యతడు<br>రెండవ దానిని దేనిని చూడడతడు XVIII-16 |
| 17. దృష్టో యేనాత్మవిక్షేపో నిరోధం కురుతే త్వసౌ ।<br>ఉదారస్తు న విక్షిప్తః సాధ్యాభావాత్కరోతి కిమ్ ॥ | ఆత్మ విక్షేపము చూచు నతడు<br>విక్షేప నిరోధము చేయ చూచు<br>ఆత్మ విక్షేపము లేని యుదారుడైన వాడు<br>చేయ చూచునేమి మరి చేయునేమి ? XVIII-17 |
| 18. ధీరో లోకవిపర్యస్తో వర్తమనోఽపి లోకవత్ ।<br>న సమాధిం న విక్షేపం న లోపం స్వస్య పశ్యతి ॥ | ధీరుడు లోకము నుండి వేరైన యతడు<br>లోకుల వలె వర్తించుచున్న గూడ<br>సమాధి విక్షేపము లేకయుండు<br>ఏవిధమైన బంధనమ్ము చూడడతడు XVIII-18 |
| 19. భావాభావవిహీనో యస్తృప్తో నిర్వాసనో బుధః ।<br>నైవ కిఞ్చిత్కృతం తేన లోకదృష్ట్యా వికుర్వతా ॥ | భావాభావ విహీనుండు యైన వాడు ఎవరు<br>తృప్తితోన నిర్వాసనతోడ బుధుడు యతడు<br>అతనికి చేయునది ఏమియును లేదు<br>లోకుల దృష్టిలో చేయునట్లున్న గూడ XVIII-19 |
| 20. ప్రవృత్తౌ వా నివృత్తౌ వా నైవ ధీరస్య దుర్గ్రహః ।<br>యదా యత్కర్తుమాయాతి తత్కృత్వా తిష్ఠతః సుఖమ్ ॥ | ప్రవృత్తిన గాని నివృత్తి యందు గాని<br>ధీరునకు దుర్గ్రహమేదియును లేదు<br>ఎపుడు ఏమి చేయవలసి వచ్చు<br>అది చేసి సుఖముండు నతడు XVIII-20 |

21. నిర్వాసనో నిరాలమ్బః స్వచ్ఛన్దో ముక్తబన్ధనః ।
క్షిప్తః సంస్కారవాతేన చేష్టతే శుష్కపర్ణవత్ ॥

నిర్వాసనతో నిరాలంబుడైన వాడు
స్వచ్ఛందుడు ముక్తబంధుడతడు
సంసార వాతమున కల్పించబడుచు
ఎండుటాకు వలె చేష్ఠ చేయు నతడు XVIII-21

22. అసంసారస్య తు క్వాపి న హర్షో న విషాదతా ।
స శీతలమనా నిత్యం విదేహ ఇవ రాజయే ॥

సంసార రహితుడైన వాని కెపుడు
హర్షమ్ము లేదు విషాదమ్ము లేదు
శీతల మనస్కుడు నిత్యమ్ము యతడు
విదేహముక్తునివలె వెలుగు నతడు XVIII-22

23. కుత్రాపి న జిహాసాస్తి నాశో వాపి న కుత్రచిత్ ।
ఆత్మారామస్య ధీరస్య శీతలాచ్ఛతరాత్మనః ॥

ఎచట గూడ జిహాస లేదు
ఎచట గూడ మరి ఆశ లేదు
ఆత్మారాముడు ధీరుడతడు
చల్లని నిర్మల మనముతోడ నుండు XVIII-23

24. ప్రకృత్యా శూన్యచిత్తస్య కుర్వతోఽస్య యదృచ్ఛయా ।
ప్రాకృతస్యేవ ధీరస్య న మానో నావమానతా ॥

స్వభావముగనె శూన్యచిత్తుడతడు
యదృచ్ఛగ చేయుచుండు నతడు
స్వభావముగనె ధీరుడతడు
మానావమానము లేక యుండు XVIII-24

25. కృతం దేహేన కర్మేదం న మయా శుద్ధరూపిణా ।
ఇతి చిన్తానురోధీ యః కుర్వన్నపి కరోతి న ॥

దేహము చేత ఈ కర్మ చేయబడియె
శుద్ధ రూపియైన నావలన కాదు
ఇట్లు చింతన చేయుచుండు నతడు
చేసినను చేయకుండునట్లె XVIII-25

26. అతద్వాదీవ కురుతే న భవేదపి బాలిశః ।
జీవన్ముక్తః సుఖీ శ్రీమాన్ సంసరన్నపి శోభతే ॥

ఏమి ఎందుకు చేయునని చెప్పకున్న కూడ
ఎప్పుడును తెలియని బాలుడుకాదు యతడు
జీవన్ముక్తుడు సుఖీ శ్రీమానుడతడు
సంసారమందున్న గూడ శోభించు నతడు XVIII-26

27. నానావిచారసుశ్రాన్తో ధీరో విశ్రాన్తిమాగతః ।
న కల్పతే న జానాతి న శృణోతి న పశ్యతి ॥

వివిధ విచార సుశ్రాంతి చెంది
ధీరుడు యతడు విశ్రాంతి నందు
కల్పించడతడు తెలిసికొనడు
వినుచుండడతడు చూడడతడు XVIII-27

28. అసమాధేరవిక్షేపాన్ న ముముక్షుర్న చేతరః ।
నిశ్చిత్య కల్పితం పశ్యన్ బ్రహ్మైవాస్తే మహాశయః ॥

సమాధి లేదు విక్షేపమ్ము లేదు
ముముక్షువు కాదు బద్ధుండు కాదు
ఇది అంతయు కల్పితమ్మని నిశ్చయించు
బ్రహ్మముగనె యుండు మహాశయుడు XVIII-28

29. యస్యాన్తః స్యాదహఙ్కారో న కరోతి కరోతి సః ।
నిరహఙ్కారధీరేణ న కిఞ్చిదకృతం కృతమ్ ॥

ఎవని యందు అహంకారముండు
చేయకున్నను అతడు చేసినట్లె
నిరహంకారి యైన ధీరుడైన యతడు
చేయుచున్న యతడు చేయనట్లె XVIII-29

30. నోద్విగ్నం న చ సన్తుష్టమకర్తృ స్పన్దవర్జితమ్ ।
నిరాశం గతసన్దేహం చిత్తం ముక్తస్య రాజతే ॥

ఉద్విగ్నము లేదు సంతుష్టి లేదు
చేయుటయు లేదు స్పందనమ్ము లేదు
ఆశలేదు మరి సందేహమ్ము లేదు
జీవన్ముక్తుని మనము వెలుగచుండునట్లు XVIII-30

31. నిర్ధ్యాతుం చేష్టితుం వాపి యచ్చిత్తం న ప్రవర్తతే ।
నిర్నిమిత్తమిదం కిన్తు నిర్ధ్యాయేతి విచేష్టతే ॥

ధ్యానము కాని చేష్ఠలందు కాని
ఎవరి చిత్తము ప్రవర్తించకుండు
నిర్నిమిత్తమున తాను యుండుచుండు
అంటు ఏమిలేక పనులు చేయుచుండు XVIII-31

32. తత్త్వం యథార్థమాకర్ణ్య మన్దః ప్రాప్నోతి మూఢతామ్ ।
అథవా యాతి సఙ్కోచమమూఢః కోఽపి మూఢవత్ ॥

తత్త్వము యథార్థముగ విన్న యపుడు
మందుడు మూఢత్వము ప్రాప్తి చెందు
లేక సంకోచమునందు మునిగి యుండు
బుద్ధిమానుడు మూఢునివలె అగుపించుచుండు XVIII-32

33. ఏకాగ్రతా నిరోధో వా మూఢైరభ్యస్యతే భృశమ్ ।
ధీరాః కృత్యం న పశ్యన్తి సుప్తవత్స్వపదే స్థితాః ॥

ఏకాగ్రతను గాని నిరోధమును గాని
మూఢులు అభ్యసించుచుంద్రు చాల
ధీరులు కృత్యముల చూడకుంద్రు
నిద్రయందు వలె స్వపద స్థితిన యుండుచుంద్రు XVIII-33

34. అప్రయత్నాత్ ప్రయత్నాద్ వా మూఢో నాప్నోతి నిర్వృతిమ్ ।
తత్త్వనిశ్చయమాత్రేణ ప్రాజ్ఞో భవతి నిర్వృతః ॥

అప్రయత్నమున గాని ప్రయత్నమున గాని
మూఢుడు నిర్వృతి నందుచుండు
తత్త్వ నిశ్చయ మాత్రమ్ము వలన
ప్రాజ్ఞుండు నిర్వృతి నందుచుండు XVIII-34

35. శుద్ధం బుద్ధం ప్రియం పూర్ణం నిష్ప్రపఞ్చం నిరామయమ్ ।
ఆత్మానం తం న జానన్తి తత్రాభ్యాసపరా జనాః ॥

శుద్ధము బుద్ధము ప్రియము పూర్ణమ్ము
నిష్ప్రపంచము మరి నిరామయము
అని ఆత్మను వారు తెలిసికొనరు
యోగాభ్యాసపరులైన జనులు యెపుడు XVIII-35

36. నాప్నోతి కర్మణా మోక్షం విమూఢోఽభ్యాసరూపిణా ।
ధన్యో విజ్ఞానమాత్రేణ ముక్తస్తిష్ఠత్యవిక్రియః ॥

కర్మల చేత మోక్షము నందలేరు
అభ్యాస రూపులైన విమూఢులెపుడు
ధన్యులు విజ్ఞాన మాత్రమ్ము చేత
ముక్తులై యుందురు క్రియలు వదలి XVIII-36

37. మూఢో నాప్నోతి తద్ బ్రహ్మ యతో భవితుమిచ్ఛతి ।
అనిచ్ఛన్నపి ధీరో హి పరబ్రహ్మస్వరూపభాక్ ॥

మూఢులు బ్రహ్మను చెందకుంద్రు
దేనిని పొంద ఇచ్ఛించుచుంద్రు
ధీరులు ఇచ్ఛ లేక యున్న గూడ
పరబ్రహ్మ రూపము నందుచుంద్రు XVIII-37

38. నిరాధారా గ్రహవ్యగ్రా మూఢాః సంసారపోషకాః ।
ఏతస్యానర్థమూలస్య మూలచ్ఛేదః కృతో బుధైః ॥

నిరాధారముగ ఆగ్రహ వ్యగులగుచునుంద్రు
మూఢులు సంసార పోషకులైన వారు
ఈ అనర్థ సంసార వృక్ష మూలమును
ఛేధించి కృతకృత్యులగుచుంద్రు బుధులు XVIII-38

39. న శాన్తిం లభతే మూఢో యతః శమితుమిచ్ఛతి ।
ధీరస్తత్త్వం వినిశ్చిత్య సర్వదా శాన్తమానసః ॥

మూఢుడు శాంతిని పొందలేడు
శాంతిని కోరుచున్న గూడ
ధీరుడు తత్త్వమును నిశ్చయించి
సర్వదా శాంతి మానసుండు యగును XVIII-39

40. క్వాత్మనో దర్శనం తస్య యద్ దృష్టమవలమ్బతే ।
ధీరాస్తం తం న పశ్యన్తి పశ్యన్త్యాత్మానమవ్యయమ్ ॥

ఆత్మ దర్శనమ్ము యెచట
దృశ్యమును దర్శించు వాని కిలన
ధీరుడు దృశ్యములు దర్శించకుండి
అవ్యయ ఆత్మను దర్శించుచుండు XVIII-40

41. క్వ నిరోధో విమూఢస్య యో నిర్బన్ధం కరోతి వై ।
స్వారామస్యైవ ధీరస్య సర్వదాసావకృత్రిమః ॥

ఎచట నిరోధమ్ము మూఢునకు చూడ
నిర్బంధము చేయుచుండు నెవడు
స్వారాముడు ధీరుడైన యతడు
ఈ నిరోధమును కృత్రిమముగ చూచుచుండు XVIII-41

42. భావస్య భావకః కశ్చిన్ న కిఞ్చిద్ భావకోపరః ।
ఉభయాభావకః కశ్చిద్ ఏవమేవ నిరాకులః ॥

భావముల భావకుండు యొకడు
కొంచెమైన భావములు లేక వేరు యొకడు
ఈ భావాభావములు లేక యుండి
ఇట్లిట్లె యుండు నిరాకులుడు యైన వాడు XVIII-42

43. శుద్ధమద్వయమాత్మానం భావయన్తి కుబుద్ధయః ।
న తు జానన్తి సంమోహాద్యావజ్జీవమనిర్వృతాః ॥

ఆత్మను శుద్ధ మనుచు అద్వయమనుచు గూడ
భావించుదురు కుబుద్ధులైన వారు
సమ్మోహము వల్ల తెలియలేక యుంద్రు
యావజ్జీవము అనిర్వృతులు వారు XVIII-43

44. ముముక్షోర్బుద్ధిరాలమ్బమన్తరేణ న విద్యతే ।
నిరాలమ్బైవ నిష్కామా బుద్ధిర్ముక్తస్య సర్వదా ॥

ముముక్షువుయైన వాని బుద్ధి
ఆలంబమును విడచి యుండలేదు
ముక్తుడు యైన యతని బుద్ధి
నిరాలంబము నిష్కామమెపుడు XVIII-44

45. విషయద్వీపినో వీక్ష్య చకితాః శరణార్థినః ।
విశన్తి ఝటితి క్రోడం నిరోధైకాగ్రసిద్ధయే ॥

విషయములను పులుల వీక్షించి చూచి
చకితులై శరణార్థులైన వారు
త్వరత్వరగ ప్రవేశించుచుంద్రు
నిరోధమను గుహల ఏకాగ్ర సిద్ధి కొరకు XVIII-45

46. నిర్వాసనం హరిం దృష్ట్వా తూష్ణీం విషయదన్తినః ।
పలాయన్తే న శక్తాస్తే సేవన్తే కృతచాటవః ॥

నిర్వాసనా సింహమును చూచి
విషయ గజములు ఊరకనె త్వరగ
పలాయనము చేయ అశక్తులగుచు
నయముగ నమ్రముగ సేవించుచుండు XVIII-46

47. న ముక్తికారికాం ధత్తే నిఃశఙ్కో యుక్తమానసః ।
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్నశ్నన్నాస్తే యథాసుఖమ్ ॥

ముక్తి మార్గములను పట్టుకొనడు
శంక లేని యుక్త మానసుడైన వాడు
చూచుచు వినుచు స్పర్శించుచును గూడ
ఆఘ్రాణించుచు తినుచు యథా సుఖమునుండు XVIII-47

48. వస్తుశ్రవణమాత్రేణ శుద్ధబుద్ధిర్నిరాకులః ।
నైవాచారమనాచారమౌదాస్యం వా ప్రపశ్యతి ॥

వస్తు శ్రవణ మాత్రమ్ము వలన
శుద్ధ బుద్ధి నిరాకులుడైన యతడు
ఆచారానాచారముల గాని
ఔదాసీన్యమును గాని చూడకుండు XVIII-48

49. యదా యత్కర్తుమాయాతి తదా తత్కురుతే ఋజుః ।
శుభం వాప్యశుభం వాపి తస్య చేష్టా హి బాలవత్ ॥

ఎపుడు ఏది చేయవలసి వచ్చు
అపుడు అది చేయు ఋజువైన యతడు
శుభము మరి అశుభమైన గూడ
అతని చేష్టలు బాలుని వోలె యుండు XVIII-49

50. స్వాతన్త్ర్యాత్సుఖమాప్నోతి స్వాతన్త్ర్యాల్లభతే పరమ్ ।
స్వాతన్త్ర్యాన్నిర్వృతిం గచ్ఛేత్స్వాతన్త్ర్యాత్ పరమం పదమ్ ॥

స్వాతంత్రము వల్ల సుఖమందుచుండు
స్వాతంత్రమున పరము పొందుచుండు
స్వాతంత్రమున నిర్వృతి చెందుచుండు
స్వాతంత్రమున పరమపదము చేరుచుండు XVIII-50

51. అకర్తృత్వమభోక్తృత్వం స్వాత్మనో మన్యతే యదా ।
తదా క్షీణా భవన్త్యేవ సమస్తాశ్చిత్తవృత్తయః ॥

అకర్తృత్వము అభోక్తృత్వమ్ము గూడ
తన ఆత్మకని తలచుచుండి యుండ
పూర్తిగ క్షీణమగుచునుండు సరిగ
సమస్త చిత్త వృత్తములు నిజము చూడ XVIII-51

52. ఉచ్ఛృఙ్ఖలాప్యకృతికా స్థితిర్ధీరస్య రాజతే ।
న తు సస్పృహచిత్తస్య శాన్తిర్మూఢస్య కృత్రిమా ॥

శాంతి లేనట్లనిపించినను గూడ
ధీరుని స్థితి శాంతినంది యుండు
సంస్పృహ చిత్తుడైన మూడుదెపుడు
కృత్రిమ శాంతిలో ఇరికి యుండు XVIII-52

53. విలసన్తి మహాభోగైర్విశన్తి గిరిగహ్వరాన్ ।
నిరస్తకల్పనా ధీరా అబద్ధా ముక్తబుద్ధయః ॥

మహాభోగముల విలసించుచుండు నొకపరి
గిరి గుహలందు ప్రవేశించు నొకపరి
నిరస్త కల్పనాయుతుడు ధీరుడైనవాడు
బద్ధుడు కాడు ముక్త బుద్ధి యతడు XVIII-53

54. శ్రోత్రియం దేవతాం తీర్థమఙ్గనాం భూపతిం ప్రియమ్ ।
దృష్ట్వా సమ్పూజ్య ధీరస్య న కాపి హృది వాసనా ॥

శ్రోత్రియుని దేవతలను తీర్థముల చూచి
అంగనల రాజును ప్రియమైన వారి చూచి
బాగుగ పూజించుచుండు ధీరుడైన వాడు
హృదయమున వాసనలేమాత్రము లేక యుండు XVIII-54

55. భృత్యైః పుత్రైః కలత్రైశ్చ దౌహిత్రైశ్చాపి గోత్రజైః ।
విహస్య ధిక్కృతో యోగీ న యాతి వికృతిం మనాక్ ॥

భృత్యులు పుత్రులు కళత్రమును గూడ
మనుమలు చుట్టములచేత గూడ
నవ్వబడి ధిక్కరించబడినవాడైన గూడ
యోగి కొంచెమును వికారమందబోడు XVIII-55

56. సన్తుష్టోఽపి న సన్తుష్టః ఖిన్నోఽపి న చ ఖిద్యతే ।
తస్యాశ్చర్యదశాం తాం తాం తాదృశా ఏవ జానతే ॥

సంతుష్టుడైనను సంతుష్టుడు కాడు యతడు
ఖిన్నుడైనను ఖిన్నుడు గాడు యతడు
అతని ఆశ్చర్యదశను
అటువంటి యతడె తెలిసికొనును XVIII-56

57. కర్తవ్యతైవ సంసారో న తాం పశ్యన్తి సూరయః ।
శూన్యాకారా నిరాకారా నిర్వికారా నిరామయాః ॥

కర్తవ్యమే మరి సంసారమ్ము యదియ
దానిని చూచి చూడరు సూరులైన వారు
శూన్యాకారులు నిరాకారులైన వారు
నిర్వికారులు నిరామయులైన వారు XVIII-57

58. అకుర్వన్నపి సఙ్క్షోభాద్ వ్యగ్రః సర్వత్ర మూఢధీః ।
కుర్వన్నపి తు కృత్యాని కుశలో హి నిరాకులః ॥

చేయకున్నను సంక్షోభ చెందుచుండ్రు
వ్యగ్రులు ఎప్పుడును మూఢులైన వారు
చేయుచున్నను కర్మల క్షోభ చెంద్రకుండ్రు
నిరాకులులు కుశలులైన వారు యెపుడు XVIII-58

59. సుఖమాస్తే సుఖం శేతే సుఖమాయాతి యాతి చ ॥
సుఖం వక్తి సుఖం భుఙ్క్తే వ్యవహారేఽపి శాన్తధీః ॥

సుఖమునుండు సుఖము నిచ్చుచుండు
సుఖముగ వచ్చు సుఖముగ పోవుచుండు
సుఖముగ మాట్లాడు సుఖముగ భుజించుచుండు
శాంతి బద్ధి యతడు వ్యవహారమందున్న గూడ XVIII-59

60. స్వభావాద్యస్య నైవార్తిర్లోకవద్ వ్యవహారిణః ।
మహాహ్రద ఇవాక్షోభ్యో గతక్లేశః సుశోభతే ॥

ఎవరికి స్వభావము వల్ల ఆర్తి లేదు
లోకుల వలె వ్యవహరించుచున్న గూడ
మహాహ్రదము వలె అక్షోభ్యుడతడు
గతక్లేశుడై బాగుగ శోభించుచుండు XVIII-60

61. నివృత్తిరపి మూఢస్య ప్రవృత్తి రుపజాయతే ।
ప్రవృత్తిరపి ధీరస్య నివృత్తిఫలభాగినీ ॥

నివృత్తి గూడ మూఢుడైన వానికెపుడు
ప్రవృత్తిగ యగుచునుండు నిజము
ప్రవృత్తి గూడ ధీరుడైన వానికెపుడు
నివృత్తి ఫలభాగినిగ యగుచునుండు XVIII-61

62. పరిగ్రహేషు వైరాగ్యం ప్రాయో మూఢస్య దృశ్యతే ।
దేహే విగలితాశస్య క్వ రాగః క్వ విరాగతా ॥

పరిగ్రహములందు వైరాగ్యమ్ము చూడ
తరచు మూఢుల యందు నగుపించుచుండు
దేహమునందు ఆశ వదలినపుడు
రాగ మెచట మరి విరాగ మెచట? XVIII-62

63. భావనాభావనాసక్తా దృష్టిర్మూఢస్య సర్వదా ।
భావ్యభావనయా సా తు స్వస్థస్యాదృష్టిరూపిణీ ॥

భావనాభావనాసక్త మగుచునుండు
మూఢుని దృష్టి ఎల్లపుడు చూడ
భావ్యములనే భావించు నందు వలన
స్వాస్థుని దృష్టి ఆసక్తి లేక యుండు XVIII-63

64. సర్వారమ్భేషు నిష్కామో యశ్చరేద్ బాలవన్ మునిః ।
న లేపస్తస్య శుద్ధస్య క్రియమాణేఽపి కర్మణి ॥

సర్వారంభముల నిష్కాముడతడు
ముని యతడు బాలుని వలె చరించు నతడు
లోపములేవి లేని శుద్ధమైన వాడు
కర్మలను చేయుచున్న యపుడు గూడ XVIII-64

65. స ఏవ ధన్య ఆత్మజ్ఞః సర్వభావేషు యః సమః ।
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్న్ అశ్నన్నిస్తర్షమానసః ॥

అతడె ధన్యుడు ఆత్మజ్ఞుడును గూడ
సర్వభావములందు సమము యెవడు
చూచుచు వినుచు స్పర్శించునపుడు
ఆఘ్రాణించుచు భుజించునపుడు నిరాశామానుడగును XVIII-65

66. క్వ సంసారః క్వ చాభాసః క్వ సాధ్యం క్వ చ సాధనమ్ ।
ఆకాశస్యేవ ధీరస్య నిర్వికల్పస్య సర్వదా ॥

సంసారమెచట అభాస మెచట
సాధ్యమెచట సాధనమ్ము యెచట
ఆకాశము వలె ధీరుండు యుండు
సర్వదా నిర్వికల్పుండు యగుచు XVIII-66

67. స జయత్యర్థసంన్యాసీ పూర్ణస్వరసవిగ్రహః ।
అకృత్రిమోఽనవచ్ఛిన్నే సమాధిర్యస్య వర్తతే ॥

జయించుచుండు అర్థ సన్యాసియైన యతడు
పూర్ణ స్వరస విగ్రహుడైన యతడు
అకృత్రిమమైన అవిచ్ఛిన్నమైన
సమాధి యెవరికి వర్తిల్లుచుండు XVIII-67

68. బహునాత్ర కిముక్తేన జ్ఞాతతత్త్వో మహాశయః ।
భోగమోక్షనిరాకాంక్షీ సదా సర్వత్ర నీరసః ॥

చాల చెప్పుటకు ఇంక ఏమిగలదు
తత్త్వజ్ఞాని మహాశయుడు యతడు
భోగ మోక్ష నిరాకాంక్షియైన యతడు
సదా సర్వత్ర నీరసమై యుండు నతడు XVIII-68

69. మహదాది జగద్ద్వైతం నామమాత్రవిజృమ్భితమ్ ।
విహాయ శుద్ధబోధస్య కిం కృత్యమవశిష్యతే ॥

మహత్తు మొదలైన జగము ద్వైతమ్ము
నామ మాత్రమున కల్పితమ్ము నదియ
దానిని విడిచి శుద్ధ బోధయైన యపుడు
చేయుటకు ఇంక ఏమి మిగులుచుండు XVIII-69

70. భ్రమభూతమిదం సర్వం కిఞ్చిన్నాస్తీతి నిశ్చయీ ।
అలక్ష్యస్ఫురణః శుద్ధః స్వభావేనైవ శామ్యతి ॥

భ్రమన కలిగినది ఈ జగము అంతయును
ఏ కొంచెము లేదని నిశ్చయించినతడు
అలక్ష్య స్ఫూర్తినంది శుద్ధుడగుచు
స్వభావము వల్లనె శాంతించుచుండు XVIII-70

71. శుద్ధస్ఫురణరూపస్య దృశ్యభావమపశ్యతః ॥
క్వ విధిః క్వ చ వైరాగ్యం క్వ త్యాగః క్వ శమోఽపి వా ॥

శుద్ధ స్ఫురణ రూపమైన యట్టి యతడు
దృశ్య భావమును చూడకనె యుండు
విధి యెచట మరి వైరాగ్యమెచట
త్యాగమెచట మరి శమము గూడ నెచట XVIII-71

72. స్ఫురతోఽనన్తరూపేణ ప్రకృతిం చ న పశ్యతః ।
క్వ బన్ధః క్వ చ వా మోక్షః క్వ హర్షః క్వ విషాదితా ॥

అనంత రూపములు స్ఫురించుచున్న గూడ
ప్రకృతిని చూచుచుండడతడు
బంధమెచట మోక్షమెచట
హర్షమెచట మరి విశాదమెచట XVIII-72

73. బుద్ధిపర్యన్తసంసారే మాయామాత్రం వివర్తతే ।
నిర్మమో నిరహఙ్కారో నిష్కామః శోభతే బుధః ॥

బుద్ధి పర్యంత సంసారమ్ము నందు
మాయమాత్రము వివర్తిల్లుచుండు
నిర్మమత్వమున నిరహంకారమ్మునందు
నిష్కామమున బుధులు శోభించుచుంద్రు XVIII-73

74. అక్షయం గతసన్తాపమాత్మానం పశ్యతో మునేః ।
క్వ విద్యా చ క్వ వా విశ్వం క్వ దేహోఽహం మమేతి వా ॥

అక్షయమ్ము గత సంతాపమైన యట్టి
ఆత్మను దర్శించుచుంద్రు మునులు
విద్య యెచట మరి విశ్వమెచట
దేహము నేను నాది యనుట యెచట XVIII-74

75. నిరోధాదీని కర్మాణి జహాతి జడధీర్యది ।
మనోరథాన్ ప్రలాపాంశ్చ కర్తుమాప్నోత్యతత్క్షణాత్ ॥

నిరోధము మొదలైన కర్మలన్ని
విడచి గూడ జడ బుద్ధియైన వాడు
మనోరథముల ప్రలాపముల గూడ
మునుగుచుండు కొంత కొంత XVIII-75

76. మన్దః శ్రుత్వాపి తద్వస్తు న జహాతి విమూఢతామ్ ।
నిర్వికల్పో బహిర్యత్నాదన్తర్విషయలాలసః ॥

మందుడు ఆత్మ గూర్చి విని గూడనైన
ఆ తోవ విడచు విమూఢత్వమ్ము వలన
మీమీద యత్నముల నిర్వికల్పునిగ కన్పించుచున్న
లోలోపల అంతర్విషయ లాలసుండు యతడు XVIII-76

77. జ్ఞానాద్ గలితకర్మా యో లోకదృష్ట్యా కర్మకృత్ ।
నాప్నోత్యవసరం కర్తుం వక్తుమేవ న కిఞ్చిన ॥

జ్ఞానము వలన కర్మలు కరిగి యుండి యున్న
లోకుల దృష్టిలో కర్మలు చేయుచున్నట్లు యున్న
కర్మలు చేయుటకు మాటలాడుటకు గూడ
కొంచెము గూడ అవసరము లేక యుండు జ్ఞాని XVIII-77

78. క్వ తమః క్వ ప్రకాశో వా హానం క్వ చ న కిఞ్చన ।
నిర్వికారస్య ధీరస్య నిరాతఙ్కస్య సర్వదా ॥

తమము యెచట ప్రకాశమ్ము యెచట
త్యాగము కొంచెము కూడ యెచట
నిర్వికారుడు మరి ధీరుడైన యంత
సర్వదా నిరాతంకుడైన యంత XVIII-78

79. క్వ ధైర్యం క్వ వివేకిత్వం క్వ నిరాతఙ్కతాపి వా ।
అనిర్వాచ్యస్వభావస్య నిఃస్వభావస్య యోగినః ॥

ధైర్య మెచట వివేకత్వ మెచట
మరి నిరాతంకత గూడ యెచట
అనిర్వాచ్య స్వభావ మందినంత
నిస్స్వభావుడైన యోగికెపుడు XVIII-79

80. న స్వర్గో నైవ నరకో జీవన్ముక్తిర్న చైవ హి ।
బహునాత్ర కిముక్తేన యోగదృష్ట్యా న కిఞ్చిన ॥

స్వర్గమ్ము లేదు నరకమ్ము లేదు
జీవన్ముక్తి గూడ అది లేనె లేదు
ఇక చాల పలుకులు పలుకుటేల
యోగదృష్టి వలన ఏమియును లేదు XVIII-80

81. నైవ ప్రార్థయతే లాభం నాలాభేనానుశోచతి ।
ధీరస్య శీతలం చిత్తమమృతేనైవ పూరితమ్ ॥

లాభమ్ము కొరకు ప్రార్థించడతడు
లాభము లేకున్న శోకించడతడు
అతని చిత్తము చల్లగ యుండునెపుడు
అమృతముచే నిండియుండు నెపుడు XVIII-81

82. న శాన్తం స్తౌతి నిష్కామో న దుష్టమపి నిన్దతి ।
సమదుఃఖసుఖస్తృప్తః కిఞ్చిత్ కృత్యం న పశ్యతి ॥

నిష్కాముడు శాంతిని స్తుతించకుండు
దుష్టత్వమునైన నిందించకుండు
సుఖదుఃఖమున సమము సంతృప్తుడతడు
కొంచెమైన చేయదగినవి చూడడతడు XVIII-82

83. ధీరో న ద్వేష్టి సంసారమాత్మానం న దిదృక్షతి ।
హర్షమర్షవినిర్ముక్తో న మృతో న చ జీవతి ॥

ధీరుడు సంసారమును ద్వేషించకుండు
ఆత్మను దర్శించుటకు కూడ కోరకుండు
హర్షమర్ష విముక్తుండు యతడు
మరణమ్ము జీవనమ్ము లేనివాడు XVIII-83

84. నిఃస్నేహః పుత్రదారాదౌ నిష్కామో విషయేషు చ ।
నిశ్చిన్తః స్వశరీరేఽపి నిరాశః శోభతే బుధః ॥

దారాపుత్రులయందు ప్రీతి లేదు
విషయములందు కోరికలు లేవు
స్వశరీరమందున్నను నిశ్చింతుడతడు
ఆశ లేక శోభించు బుధుడు యతడు XVIII-84

85. తుష్టిః సర్వత్ర ధీరస్య యథాపతితవర్తినః ।
స్వచ్ఛన్దం చరతో దేశాన్ యత్రస్తమితశాయినః ॥

ధీరుడు సర్వత్ర సంతుష్టుడతడు
ఎట్లు జరిగిన అట్లు అరుగనిచ్చు
స్వచ్ఛందముగ చరించుచుండు
ఎచట సూర్యుడు కుంకిన అచట శయనించుచుండు XVIII-85

86. పతతూదేతు వా దేహో నాస్య చిన్తా మహాత్మనః ।
స్వభావభూమివిశ్రాన్తివిస్మృతాశేష సంసృతేః ॥

దేహము పోయినను ఉండినను గాని
మహాత్మునకు ఏమాత్రము చింత లేదు
స్వభావ భూమిన విశ్రాంతి యంది
అన్ని సంస్కారములు విస్మరించుచుండు XVIII-86

87. అకిఞ్చనః కామచారో నిర్ద్వన్ద్వశ్ఛిన్నసంశయః ।
అసక్తః సర్వభావేషు కేవలో రమతే బుధః ॥

ఏ కొంచెమును కామములు లేని యతడు
నిర్ద్వందముతో ఛిన్న సంశయుడైన వాడు
సర్వభావముల అసక్తుడైన యతడు
బుధుడు కైవల్యమున రమించుచుండు XVIII-87

88. నిర్మమః శోభతే ధీరః సమలోష్టాశ్మకాఞ్చనః ।
సుభిన్నహృదయగ్రన్థిర్వినిర్ధూతరజస్తమః ॥

నిర్మమత్వమున ధీరుడు శోభించుచుండు
మట్టి మణి బంగారు ఒకటిగ చూచుచుండు
హృదయగ్రంథులు బాగుగ భిన్నమైన వాడు
రజస్తమములు వినిర్ధూతమై వెలుగుచుండు XVIII-88

89. సర్వత్రానవధానస్య న కిఞ్చిద్ వాసనా హృది ।
ముక్తాత్మనో వితృప్తస్య తులనా కేన జాయతే ॥

సర్వత్ర అనవధానుడై యుండునతడు
ఏ కొంచెము వాసన హృదిన లేకయుండు
యుక్తాత్ముడు సంపూర్ణ సంతృప్తితోనుండు నతడు
అతనికి తుల్యమగువాడు వేరుయెవడు XVIII-89

90. జానన్నపి న జానాతి పశ్యన్నపి న పశ్యతి ।
బ్రువన్న్ అపి న చ బ్రూతే కోఽన్యో నిర్వాసనాదృతే ॥

తెలిసి కూడ తెలియకుండు నతడు
చూచినను చూడకుండు నతడు
పలికినను పలుకకుండు నతడు
నిర్వాసనాయుతుడుగాక అట్లుండునెవడు XVIII-90

91. భిక్షుర్వా భూపతిర్వాపి యో నిష్కామః స శోభతే ।
భావేషు గలితా యస్య శోభనాశోభనా మతిః ॥

భిక్షువైనను భూపతియైన గూడ
నిష్కామముతోడ శోభిల్లుచుండు
భావములు కరిగిపోయినట్టివాడు
శోభనాశోభనములను దాటియుండు **XVIII-91**

92. క్వ స్వాచ్ఛన్ద్యం క్వ సఙ్కోచః క్వ వా తత్త్వవినిశ్చయః ।
నిర్వ్యాజార్జవభూతస్య చరితార్థస్య యోగినః ॥

స్వచ్ఛంధ మెచట సంకోచ మెచట
తత్త్వ నిశ్చయమ్ము అదిగూడ యెచట
నిర్వ్యాజార్జవభూతుడైన యట్టి
చరితార్థుడైన పరమయోగి కెపుడు **XVIII-92**

93. ఆత్మవిశ్రాన్తితృప్తేన నిరాశేన గతార్తినా ।
అన్తర్యదనుభూయేత తత్ కథం కస్య కథ్యతే ॥

ఆత్మ విశ్రాంతి తృప్తుడైన యపుడు
నిరాశతోన గతార్తియైన యపుడు
అంతరమున అనుభూతియైన యపుడు
ఎవరికి ఎట్లు ఏమి చెప్పుటకు గలదు **XVIII-93**

94. సుప్తోఽపి న సుషుప్తౌ చ స్వప్నేఽపి శయితో న చ ।
జాగరేఽపి న జాగర్తి ధీరస్తృప్తః పదే పదే ॥

సుషుప్తిననున్న లేకున్న గూడ
స్వప్నమందున్న లేకున్న గూడ
జాగృతిననున్న లేకున్న గూడ
ధీరుడు తృప్తినందు పరమపదమునందు **XVIII-94**

95. జ్ఞః సచిన్తోఽపి నిశ్చిన్తః సేన్ద్రియోపి నిరిన్ద్రియః ।
సుబుద్ధిరపి నిర్బుద్ధిః సాహఙ్కారోఽనహఙ్కృతిః ॥

విజ్ఞుడు చింతన చేసినను నిశ్చింతుడై యుండు నెపుడు
ఇంద్రియములున్నను నిరీంద్రుడై యుండుచుండు
బుద్ధియున్నను నిర్బుద్ధితో యుండునతడు
అహంకారమున్నను నిరహంకారి యతడు **XVIII-95**

96. న సుఖీ న చ వా దుఃఖీ న విరక్తో న సఙ్గవాన్ ।
న ముముక్షుర్న వా ముక్తా న కిఞ్చిన్న చ కిఞ్చన ॥

దుఃఖిగాదు సుఖియుగాదు యతడు
విరక్తుడుగాదు సంగవానుండుగాదు
ముముక్షువుగాదు ముక్తుండుగాదు
ఏ కొంచెమునుగాదు ఏమియునుగాదు **XVIII-96**

97. విక్షేపేఽపి న విక్షిప్తః సమాధౌ న సమాధిమాన్ ।
జాడ్యేఽపి న జడో ధన్యః పాణ్డిత్యేఽపి న పణ్డితః ॥

విక్షేపమున గూడ విక్షిప్తుండు గాడు
సమాధిన నున్న గూడ సమాధిమానుండు గాడు
జాడ్యమున నున్నను జడుడు గాడు
పాండిత్యమున్నను పండితుండు గాడు **XVIII-97**

98. ముక్తో యథాస్థితిస్వస్థః కృతకర్తవ్యనిర్వృతః ।
సమః సర్వత్ర వైతృష్ణ్యాన్న స్మరత్యకృతం కృతమ్ ॥

ముక్తుడు యథాస్థితిన స్వస్థుండు యతడు
కృతకర్తవ్యముల నిర్వృతి చెందియుండు
సర్వత్ర సముడు తృష్ణ వీడియుండు
స్మరించడు అకృతముల కృతములను గూడ XVIII-98

99. న ప్రీయతే వన్ద్యమానో నిన్ద్యమానో న కుప్యతి ।
నైవోద్విజతి మరణే జీవనే నాభినన్దతి ॥

పొగడ్తలయందు పొంగకుండు
నిందలయందు క్రుంగకుండు
మరణమున భయము లేదు
జీవనమనిన సంతోషమ్ము లేదు XVIII-99

100. న ధావతి జనాకీర్ణం నారణ్యముపశాన్తధీః ।
యథాతథా యత్రతత్ర సమ ఏవావతిష్ఠతే ॥

జనాకీర్ణములకై పరిగెత్తడతడు
అరణ్యములందు కూర్చుండడతడు
యథాతథా యదాతదా
సమముగ స్థిరముండు నతడు XVIII-100

ఇది అష్టావక్రగీత యందు ***"జీవన్ముక్తుడు"*** అను
పదునెనిమిదవ అధ్యాయము.

# XIX. ఆత్మస్థితి

| జనక ఉవాచ : | జనక రాజర్షి అనెను : | |
|---|---|---|
| 1. తత్త్వవిజ్ఞానసన్దంశమాదాయ హృదయోదరాత్ ।<br>నానావిధపరామర్శశల్యోద్ధారః కృతో మయా ॥ | తత్త్వవిజ్ఞానమను పట్టకారుతోన<br>హృదయమందు లోలోపల కెలుకుచుండు<br>నానావిధ పరామర్శలనెడు యట్టి<br>శల్యము నుద్ధరించినాను నేను | XIX-1 |
| 2. క్వ ధర్మః క్వ చ వా కామః క్వ చార్థః క్వ వివేకితా ।<br>క్వ ద్వైతం క్వ చ వాఽద్వైతం స్వమహిమ్ని స్థితస్య మే ॥ | ధర్మ మెచట కామ మెచట<br>అర్థ మెచట వివేకత్వ మెచట<br>ద్వైత మెచట అద్వైతమ్ము గూడ యెచట<br>స్వమహిమన స్థితమున్నాను నేను | XIX-2 |
| 3. క్వ భూతం క్వ భవిష్యద్ వా వర్తమానమపి క్వ వా ।<br>క్వ దేశః క్వ చ వా నిత్యం స్వమహిమ్ని స్థితస్య మే ॥ | భూత మెచట భవిష్యత్తు యెచట<br>వర్తమానమ్ము గూడ యెచట<br>దేశమెచట మరి నిత్యమెచట<br>స్వమహిమన స్థితమున్నాను నేను | XIX-3 |
| 4. క్వ చాత్మా క్వ చ వానాత్మా క్వ శుభం క్వాశుభం యథా ।<br>క్వ చిన్తా క్వ చ వాచిన్తా స్వమహిమ్ని స్థితస్య మే ॥ | ఆత్మ యెచట అనాత్మ యెచట<br>శుభము యెచట అశుభముగూడ యెచట<br>చింత యెచట అచింతగూడ యెచట<br>స్వమహిమన స్థితమున్నాను నేను | XIX-4 |
| 5. క్వ స్వప్నః క్వ సుషుప్తిర్వా క్వ చ జాగరణం తథా ।<br>క్వ తురీయం భయం వాపి స్వమహిమ్ని స్థితస్య మే ॥ | స్వప్న మెచట సుషుప్తి యెచట<br>జాగృతి గూడ యది చూడ నెచట<br>తురీయ మెచట భయము యెచట<br>స్వమహిమన స్థితమున్నాను నేను | XIX-5 |
| 6. క్వ దూరం క్వ సమీపం వా బాహ్యం క్వాభ్యన్తరం క్వ వా ।<br>క్వ స్థూలం క్వ చ వా సూక్ష్మం స్వమహిమ్ని స్థితస్య మే ॥ | దూరమెచట దగ్గరయు నెచట<br>బాహ్యమెచట అభ్యంతరమ్ము నెచట<br>స్థూలమెచట సూక్ష్మమెచట<br>స్వమహిమన స్థితమున్నాను నేను | XIX-6 |

7. క్వ మృత్యుర్జీవితం వా క్వ లోకాః క్వాస్య క్వ లౌకికమ్ ।
క్వ లయః క్వ సమాధిర్వా స్వమహిమ్ని స్థితస్య మే ॥

మృత్యువెచట జీవనమ్ము యెచట
లౌకికమ్ము గూడ చూడ యెచట
లయము యెచట సమాధి యెచట
స్వమహిమన స్థితమున్నాను నేను XIX-7

8. అలం త్రివర్గకథయా యోగస్య కథయాప్యలమ్ ।
అలం విజ్ఞానకథయా విశ్రాన్తస్య మమాత్మని ॥

చాలు త్రివర్గ కథలు
చాలు యోగ కథలు
చాలు విజ్ఞాన కథలు
ఆత్మ విశ్రాంతుడనైన నాకు XIX-8

ఇది అష్టావక్రగీత యందు **"ఆత్మస్థితి"** అను
పంతొమ్మిదవ అధ్యాయము.

# XX. బ్రహ్మస్థితి

| జనక ఉవాచ : | జనక రాజర్షి అనెను : |
|---|---|
| 1. క్వ భూతాని క్వ దేహో వా క్వేన్ద్రియాణి క్వ వా మనః ।<br>క్వ శూన్యం క్వ చ నైరాశ్యం మత్స్వరూపే నిరఞ్జనే ॥ | భూతములు యెచట దేహమెచట<br>ఇంద్రియములు యెచట మనము యెచట<br>శూన్యమెచట నైరాశ్యమెచట<br>స్వస్వరూపమున నిరంజనుండ నేను XX-1 |
| 2. క్వ శాస్త్రం క్వాత్మవిజ్ఞానం క్వ వా నిర్విషయం మనః ।<br>క్వ తృప్తిః క్వ వితృష్ణాత్వం గతద్వన్ద్వస్య మే సదా ॥ | శాస్త్రమెచట ఆత్మ విజ్ఞాన మెచట<br>నిర్విషయమైన మనము యెచట<br>తృప్తి యెచట వితృష్ణత్వమెచట<br>గతద్వందుడనైన నాకు యెపుడు XX-2 |
| 3. క్వ విద్యా క్వ చ వావిద్యా క్వాహం క్వేదం మమ క్వ వా ।<br>క్వ బన్ధ క్వ చ వా మోక్షః స్వరూపస్య క్వ రూపితా ॥ | విద్య యెచట అవిద్య యెచట<br>'నేను' యెచట 'ఇది'యు నెచట 'నాది' యెచట<br>బంధమెచట మోక్షమెచట<br>స్వరూపమున రూపమెచట XX-3 |
| 4. క్వ ప్రారబ్ధాని కర్మాణి జీవన్ముక్తిరపి క్వ వా ।<br>క్వ తద్ విదేహకైవల్యం నిర్విశేషస్య సర్వదా ॥ | ప్రారబ్ధమెచట కర్మమెచట<br>జీవన్ముక్తి గూడ నెచట<br>విదేహముక్తి యెచట కైవల్యమెచట<br>నిర్విషేశుడైన నాకు యెపుడు XX-4 |
| 5. క్వ కర్తా క్వ చ వా భోక్తా నిష్క్రియం స్ఫురణం క్వ వా ।<br>క్వాపరోక్షం ఫలం వా క్వ నిఃస్వభావస్య మే సదా ॥ | కర్త యెచట భోక్త యెచట<br>నిష్క్రియత్వము స్ఫురణమ్ము యెచట<br>అపరోక్షమెచట ఫలము యెచట<br>నిస్స్వభావుడనైన నాకు యెపుడు XX-5 |
| 6. క్వ లోకం క్వ ముముక్షుర్వా క్వ యోగీ జ్ఞానవాన్ క్వ వా ।<br>క్వ బద్ధః క్వ చ వా ముక్తః స్వస్వరూపేఽహమద్వయే ॥ | లోకమెచట ముముక్షువు గూడ యెచట<br>యోగి యెచట జ్ఞానవంతుడెచట<br>బద్ధమెచట ముక్తి యెచట<br>సస్వరూపమున అద్వయమైన నాకు XX-6 |

7. క్వ సృష్టిః క్వ చ సంహారః క్వ సాధ్యం క్వ చ సాధనమ్ ।
క్వ సాధకః క్వ సిద్ధిర్వా స్వస్వరూపేఽహమద్వయే ॥

సృష్టి యెచట సంహారమెచట
సాధ్యమెచట సాధనమ్ము యెచట
సాధకుండు యెచట సిద్ధి యెచట
స్వస్వరూపమున అద్వయుండ నేను XX-7

8. క్వ ప్రమాతా ప్రమాణం వా క్వ ప్రమేయం క్వ చ ప్రమా ।
క్వ కిఞ్చిత్ క్వ న కిఞ్చిద్ వా సర్వదా విమలస్య మే ॥

ప్రమాతయెచట ప్రమాణమెచట
ప్రమయెచట ప్రమేయమెచట
ఏ కొంచెమెచట ఏ కొంచెము కానిదెచట
విమలుండనైన నాకు యెపుడు XX-8

9. క్వ విక్షేపః క్వ చైకాగ్ర్యం క్వ నిర్బోధః క్వ మూఢతా ।
క్వ హర్షః క్వ విషాదో వా సర్వదా నిష్క్రియస్య మే ॥

విక్షేపమెచట ఏకాగ్రమెచట
నిర్బోధమెచట మూఢత్వమెచట
హర్షమెచట విషాదమెచట
నిష్క్రియుండనై యున్నాను యెపుడు XX-9

10. క్వ చైష వ్యవహారో వా క్వ చ సా పరమార్థతా ।
క్వ సుఖం క్వ చ వా దుఃఖం నిర్విమర్శస్య మే సదా ॥

ఈ వ్యవహారములెచట
ఆ పరమార్థమెచట
సుఖము యెచట దుఃఖమ్ము యెచట
నిర్విమర్శుడనైన నాకు యెపుడు XX-10

11. క్వ మాయా క్వ చ సంసారః క్వ ప్రీతిర్విరతిః క్వ వా ।
క్వ జీవః క్వ చ తద్బ్రహ్మ సర్వదా విమలస్య మే ॥

మాయ యెచట సంసారమెచట
ప్రీతి యెచట విరతి యెచట
ఈ జీవి యెచట తద్బ్రహ్మ యెచట
విమలుండనైన నాకు యెపుడు XX-11

12. క్వ ప్రవృత్తిర్నిర్వృత్తిర్వా క్వ ముక్తిః క్వ చ బన్ధనమ్ ।
కూటస్థనిర్విభాగస్య స్వస్థస్య మమ సర్వదా ॥

ప్రవృత్తి యెచట నివృత్తి యెచట
ముక్తి యెచట బంధనమ్ము యెచట
కూటస్థుడు నిర్విభాగుండు
స్వస్థుడనైన నాకు యెపుడు XX-12

13. క్వోపదేశః క్వ వా శాస్త్రం క్వ శిష్యః క్వ చ వా గురుః ।
క్వ చాస్తి పురుషార్థో వా నిరుపాధేః శివస్య మే ॥

ఉపదేశమెచట శాస్త్రమెచట
శిష్యుడెచట గురువు యెచట
మరి పురుషార్థము గూడ నెచట
ఉపాధిలేని శివుడనైన నాకు XX-13

| | |
|---|---|
| 14. క్వ చాస్తి క్వ చ వా నాస్తి క్వాస్తి చైకం క్వ చ ద్వయమ్ ।<br>బహునాత్ర కిముక్తేన కిఞ్చిన్నోత్తిష్ఠతే మమ ॥ | అస్తి యెచట నాస్తి యెచట<br>ఒకటి యెచట ద్వయము యెచట<br>ఇంక చాల చెప్పుటయు యెచట<br>నానుండి ఏ కొంచెము వెడలిరాదు. XX-14 |

ఇది అష్టావక్రగీత యందు ***"బ్రహ్మస్థితి"*** అను ఇరువదియవ అధ్యాయము.

ఇతి అష్టావక్రగీతా సమాప్తా ।

॥ ఓం తత్సత్ ॥

సర్వము సంపూర్ణము

ఓం తదసద్

# అష్టావక్ర గీతమాల

**విశ్వసాక్షి చైతన్య రసము** ను గ్రోలి **ద్వంద్వముక్తుడు ఆత్మజ్ఞుడు** కాగానే **లయము** ను దాటి **లయాతీతము** నంది ఆత్మ యనెడు **మహాంభోధి** లో తేలి **చిత్తము** ను పూర్ణశుద్ధము చేసి **నిర్వేదము, వైరాగ్యము, నిర్వాసన** అనుభవము అయి **స్వాస్థితుడు** యగుచు **నిజానందము** నంది **క్షీణ సంస్మరుణుడు** యగుచు **జ్ఞానస్వరూపము, నిర్వృతి, కైవల్యము** నందుకొని **జీవన్ముక్తుడు** అయి **ఆత్మస్థితి, బ్రహ్మస్థితి** లో స్థిరముగా నుండుటయే **పరమపదము.**

# శాంతి పాఠము

| | |
|---|---|
| **1. ఓం పూర్ణమదః పూర్ణమిదం** | పూర్ణము అది. పూర్ణము ఇది |
| **పూర్ణాత్పూర్ణ ముదచ్యతే ।** | పూర్ణమున పూర్ణము ప్రకటితమగును |
| **పూర్ణస్య పూర్ణమాదాయ** | పూర్ణము పూర్ణమున ఆదాయమైన |
| **పూర్ణమేవావశిష్యతే ॥** | పూర్ణమే మిగిలియుండును. |

**బృహదారణ్యకోపనిషత్ (VII-1-1)**

**23-12-2023**

**చైతన్య ఉత్సవ దినము**

